www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 349 శనివారం, ఆగస్టు 30, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## జీఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

### రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి

**- జీఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1.5కోట్ల నుండి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు మిగతాది 2లో...

# జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

### రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది

**జిఎస్టీ నష్టాలకు కేంద్రమే**

**ప్రత్యామ్నాయం చూడాలి**

**తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి డిమాండ్**



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్‌ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి.. పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం మిగతా2లో...

## రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం




**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య**

**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నామన్న లోకేశ్**

**అమరావతి,ఆగస్టు 29:** 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతాది 2లో...




## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చపర్వాట్లను సమీక్షించిన స్పీకర్**






## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

2లో.

### : టోక్యోలో మోదీ

**టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం**

**ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని**

**త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా**

# హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

### ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు

**హైదరాబాద్, ఆగస్టు 29:** హైదరా బాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారం భం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాం తాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు మిగతా2లో...





## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 29:** స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిజాం కాలేజీ విద్యార్థిని సుమన ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు అభ్యర్థన చేయగా.. మిగతా2లో...

## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

**అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్**

**విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష**




**హైదరాబాద్, ఆగస్టు 29:** పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. మిగతాది 2లో...

# ఆగని వానలు

- అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..
- ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే
- ఛత్తీస్‌గఢ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ

**ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వానల అంచనా**



## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

(మొదటి పేజి తరువాయి)

సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి.

## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

**టోక్యో, ఆగస్టు 29:** భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవల ం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్ర మాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేప ట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్య మివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగు

## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)



ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ. 7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఢిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రు లు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు.

## భారీ వర్షాలకు రూ.374 కోట్ల నష్టం:మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు 29:** రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శు క్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ.374.71 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు.మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

(మొదటి పేజి తరువాయి)

విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి**

'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట**

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్,

## రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం

**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**



**అమరావతి, ఆగస్టు 29:**

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్... మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ**

**ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**



**హైదరాబాద్, ఆగస్టు 29:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వా హణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముంద స్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

## ఆగని వానలు

**హైదరాబాద్, 29:** తెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పందించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్యూ చెప్పారు కేటీఆర్.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో మీరు అత్యంత చురుకైన నాయకులలో ఒకరు. నిజాం కళాశాల పూర్వ విద్యార్థిగా, మీరు ఎక్స్ వేదికగా మా సమస్యలను ముందుగానే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము అని సుమన అనే విద్యార్థిని ట్వీట్ చేశారు.ఇటీవలే నేను నిజాం కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశాను. టీసీ తీసుకునేందుకు వెళ్తే.. ఆర్టీఎఫ్ రూ. 28 వేలు, ఎంటీఎఫ్ రూ. 14 వేలు చెల్లించాలని అడిగారు. ఇప్పటి వరకు తమకు ఫైనల్ ఇయర్ స్కాలర్‌షిప్ చెల్లించలేదు. మాది మధ్య తరగతి కుటుంబం.. దయచేసి తక్షణమే స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నట్లు సుమన్ ప్రభుత్వాన్ని కోరారు.

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎలాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
శనివారం,
ఆగస్టు 30, 2025


# తహశీల్దార్ పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29( పీపుల్స్ న్యూస్):**ఖిలావరంగల్ తహశీల్దార్ బండి నాగేశ్వర్ రావు పై ఏసీబీ ఆదాయానికి మించిన కేసు నమోదు చేసింది. హనుమకొండ, ఖమ్మంలో సోదాలు చేసిన ఏసీబీ అధికారులు రూ.1.15 కోట్ల ఇల్లు, రూ.1.43 కోట్ల 17.10 ఎకరాల వ్యవసాయ భూమి, రూ.24 లక్షల బంగారు ఆభరణాలు, రూ. లక్ష విలువైన వెండి, రూ.35 లక్షల 2 ఫోర్ వీలర్స్, రూ.3 లక్షల విలువైన రిస్ట్ వాచెస్ సహా మొత్తం రూ.5 కోట్లకు పైగానే ఆస్తులున్నట్లు అధికారులు గుర్తించారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యువతి దారుణ హత్య..

### కాటారం మండలం మేడిపల్లి గ్రామ సమీపంలో



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29( పీపుల్స్ న్యూస్) :**కాటారం – భూపాలపల్లి జాతీయ రహదారి అటవీ ప్రాంతంలో యువతి కుల్లిపోయిన మృతదేహం కలకలం.చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల వర్షిణి(22) యువతిగా గుర్తింపు ఘటన స్థలంలో ఆదార్ కార్డ్ లభ్యం ఈనెల 6 న చిట్యాల పీఏస్ లో మిస్సింగ్ కేసు నమోదు.అటవీ ప్రాంతంలో మృతదేహం వద్ద పసుపు, కుంకుమా, నిమ్మకాయల ఆనవాళ్లు క్షుద్రపూజలు చేసి యువతిని బలిచ్చారా అనే అనుమానలు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్న కాటారం పోలీసులు


# అద్భుత శిల్పకళకు నిదర్శనం రామప్పలోని గజరాజుల శిల్పశ్రేణి





**ములుగు జిల్లా ప్రతినిధి (వెంకటాపూర్) ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్):**రామప్ప కాకతీయులచే నిర్మితమైన ఈ రుద్రేశ్వరాలయాన్ని క్షుణ్ణంగా చూసిన ప్రతీసారి ఏదో కొత్త విషయం బయటపడుతూనే ఉంటుంది. ప్రధానంగా, ఇక్కడి మదనికలు, అద్భుతమైన శిల్ప సంపద, అప్పటి సామాజిక, సాంస్కృతిక, గ్రామీణ, వాణిజ్య, విదేశీ టూరిస్టులను తెలియచేసే ఎన్నో శిల్పాలు ఈ రామప్ప ఆలయం చుట్టూ ఉన్నాయి. ఈ ఆలయంలోని ప్రతీ శిల్పం, దేనికదే ఒక ప్రత్యేకతతో ఉంటుంది. అయితే, ఈ రామప్ప ఆలయంలో ఏనుగుల శిల్పాలు ఒక ప్రత్యేకత కలిగి ఉన్నాయి. మొదటగా, ఈ ఆలయంలోకి ఎలా ప్రవేశించాలి, రామలింగే శ్వరుడి దర్శనం అనంతరం తిరిగి ఎలా బయటికి రావాలనే విధానాన్ని తెలుపుతూ శిల్పులు ఏనుగుల వరుసలతో వెళ్లే మార్గాన్ని సూచించారు. ప్రస్తుతం, నంది విగ్రహం ఎదురుగా ఉన్న తూర్పు ద్వారం మొదలునుండి ఈ ఏనుగుల శిల్పాల వరస ప్రారంభమై కుడివైపు నుండి ప్రారంభమై ఛుట్టో తిరిగి గర్భగృహంలోకి ప్రవేశించి తిరిగి ఎడమ వైపునుండి బయటకీ వచ్చే విధంగా ఈ ఏనుగుల శిల్పాల వరుస తెలియ చేస్తాయి. అదేవిధంగా. ఇతర ప్రవేశ ద్వారాలనుండి కూడా ఇదే మాదిరి ఏనుగుల శిల్ప వరస ఉంటుంది.మొత్తం 526 ఏనుగుల విగ్రహాల వరుస రామప్ప ఆలయం శిల్పకళా వైభవానికి పరాకాష్ట అని చెప్పవచ్చు. ఈ ఆలయంలోని సాలభంజికల, వీటినే మదనికలు అని కూడా అంటారు, విగ్రహాలు అద్భుతంగా చెక్కారు. వాటిని చూడాలే కానీ ఎంత వర్ణించినా తక్కువే. అదేవిధంగా, రామప్ప నంది కి ఒక ప్రత్యేకత ఉంటుంది. దానికెదురుగా ఎక్కడినుండి చూసినా ఆ నంది మనవైపు చూసినట్టుగానే ఉంటుంది. ఇదే వరుసలో రామప్ప ఆలయంపై చెక్కిన గజరాజుల శ్రేణి కూడా ఉంటుంది. కాకతీయుల గజబలం అంటే కాకతీయ రాజుల కాలంలో ఉన్న ఏనుగుల దండు. ఇది వారి సైన్యంలో ఒక ముఖ్యమైన భాగం. కాకతీయులు తమ రాజ్య విస్తరణకు, రక్షణకు గజబలాన్ని ఉపయోగించారు. కాకతీయుల గజబలం వారి సైనిక శక్తిని, సామ్రాజ్య విస్తరణను సూచిస్తుంది.రామప్పలో చెక్కిన దాదాపు 526 గజరాజుల విగ్రహాలు మననుమంత్రం ముగ్దులను చేస్తాయి. ప్రతీ విగ్రహం ఒకదానికి ఒకటి అసలే పోలిక ఉండదు. దేనికదే వేర్వేరుగా ఉంటుంది. ఈ ఏనుగుల శ్రేణి చెక్కడంలో శిల్పి గజిబిజిపడిపోవడం తేలిక. కానీ అది జరగలేదని పసిగట్టవచ్చు. ఒక శిలమీద ఎన్నో నిద్రలేని రాత్రులూ, స్తిమితం లేని పగళ్లనూ గడిపి సజీవంగా ప్రాణంపోయడం మరొక ఎత్తు. అలాంటిది ఈ రామప్పలోని ఒక్క ఏనుగుల విగ్రహాల చెక్కడానికే ఎంతో కృషి చేశారని చెప్పవచ్చు. ప్రతి విగ్రహం ముగ్ధమనోహరమైన నున్నని దేహం, ఆభరణాలూ, వాటి తొండాల భంగిమ వేర్వేరుగా ఉండడం, ప్రతీ విగ్రహంలో జీవ కల ఉట్టిపడుతుండడం ఇక్కడి శిల్పుల అద్భుత కళా నైపుణ్యానికి మచ్చుతునక ఈ గజరాజుల శిల్ప శ్రేణి. ఈ ఆలయం ద్వారపతంగం మీద లలాటబింబంగా గజలక్ష్మి ల విగ్రహాలు కూడా చెక్కివుంటాయి కాకతీయులు సమర్ధవంతమైన భారీ సైన్యాన్ని పోషించారు. సమకాలీన యాదవ, హొయసాల, పాండ్య, ముస్లిం సుల్తానుల సేనలతో అనేక విజయాలు సాధించడం వారి సైనిక శక్తికి నిదర్శనం. ప్రతాపరుద్రుని సైన్యంలో వెయ్యి ఏనుగులు, ఇరవై వేల గుర్రాలు, తొమ్మిది లక్షల కాల్బలం ఉన్నట్లు తెలుస్తుంది. వీటి సేనాధిపతులను గజ సాహిణి, అశ్వ సాహిణి అని పిలిచేవారు. గణపతిదేవుని కాలంలో జాయపసేనాని గజసాహిణి, ప్రతాపరుద్రుని కాలంలో బెండపూడి అన్నయ్య గజబలాధ్యక్షుడు. కాకతీయుల సైనిక వ్యవస్థలో మూలబలం లేదా స్థిరసైన్యం, సామంత సైన్యం అని రెండురకాల సైన్యాలు ఉండేవి. మూలబలం పాలకుని ప్రత్యక్ష పర్యవేక్షణ కింద లేదా పాలకుని చేత నియమితులైనవారి ఆధీనంలో, పోషణలో ఉండేది. గజసాహిణి (ఏనుగుల దళం ), అశ్వసాహిణి (అశ్విక దళం అటువంటివారే. ఇలా ప్రతీ కాకతీయ ఆలయాల్లో గజబలాన్ని తెలియచేసే విగ్రహాలు చెక్కించి వాటి గౌరవానికి పెద్దపీట వేశారు.

# అంబేద్కర్ నగర్ లో గణనాథునికి ప్రత్యేక పూజలు



**కూకట్ పల్లి, ఆగస్టు 29, (పీపుల్స్ న్యూస్ ) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మూసాపేట్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ అధ్యక్షులు కర్క నిఖిల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని కూకట్పల్లి నియోజక వర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు దర్శిం చుకుని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల టీంకు, జెల్లా సాయి,కర్క మహేష్, రమేష్ పాటిల్,భరత్, కర్క లోహిత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత సొసైటీలు, టి ఎఫ్ టి గ్రామాలకే మద్యం షాపులలో రిజర్వేషన్స్ కల్పించాలి.

### ఇచ్చిన మాట ప్రకారం 25% ఇవ్వాలి.
### ప్రతి గీత కార్మికునికి టూ వీలర్ బైక్ ఇవ్వాలి
### ఎన్నికల హామీలన్నీ అమలు చేయాలి.
### కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదు. కల్లుగీత సొసైటీ లకు, టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలని. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి బుర్ర శ్రీనివాసుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాకేంద్రం లోని .సంఘం కార్యాలయంలో రంగు సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ మద్యం షాపులలో రిజర్వేషన్స్ పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదన్నారు .మద్యం షాపుల టెండర్లలో గౌడులకు 15% ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్స్ గత టీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గౌడులకు 25 శాతం పెంచుతామని చెప్పిందని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు.మద్యం వల్ల కల్లుగీత వృత్తి దెబ్బ తింటుందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతో మద్యం వేలం పాటల్లో గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పించారు. ఫలితంగా 392 మంది ఉపయోగించుకున్నారు కానీ దీని వల్ల ఇచ్చిన ఉద్దేశం నెరవేర లేదన్నారు. కల్లుగీత సొసైటీలకు, టి ఎఫ్ టి గ్రామాలకు ఇచ్చినట్లయితే ఆర్థికంగా గీత కార్మికులకు ఉపయోగం జరుగుతుందన్నారు.అందుకని ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. బేవరేజెస్, డిస్టలరీస్, బాటిలింగ్ తదితర మద్యం ఉత్పత్తి రంగంలో కూడా రిజర్వేషన్స్ కల్పిస్తే సొసైటీలు బలోపేతం అవుతాయని గీత కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు. ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కొత్త వారికి పెన్షన్ అమలు చేయాలని, నందనములోని నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గీత కార్మికులు పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ పులి రమేష్ గౌడ్ ఉయ్యాల మధుకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాసేవలో వెంకటాపూర్ పోలీసులు

### భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు వెంకటాపూర్ పోలీసులను అభినందిస్తున్న మండల ప్రజలు










**ములుగు జిల్లా (వెంకటాపూర్)ప్రతినిధి ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్):** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీగా ఉండే వెంకటాపూర్ పోలీసులు ప్రజాసేవలో ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రహదారులు కోతకుగురైయ్యాయి. ఈ నేపద్యంలో రహదారి వెంట వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్య లో భాగంగా ములుగు సిఐ దారం సురేష్,, వెంకటాపురం ఎస్ఐ చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు రహదారుకి మరమ్మత్తులు చేపట్టారు. ముఖ్యంగా మండలంలోని లక్ష్మీదేవి పేట –బూర్గుపేట గ్రామాల మధ్య గల ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ వారి సహకారంతో శుక్రవారం ఎస్సై చల్ల రాజు తమ సిబ్బందితో కలిసి సదురు రహదారిపై ట్రాక్టర్ల ద్వారా మొరం పోయించి మరమ్మత్తులు చేపట్టారు. గత వారం రోజులుగా రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బంది పడ్డ వాహనదారులు, మండల ప్రజలు పోలీసులు చేపట్టిన సేవా కార్యక్రమాన్ని తెలుసుకొని ఎస్సై చల్లారాజు తోపాటు పోలీస్ సిబ్బందిని అభినందిస్తున్నారు.

# మేడారం మహా జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

### అన్ని పనులు నాణ్యతతో శాశ్వతంగా నిలిచే విధంగా ఉండాలి.
### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.
### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్):**జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరగనున్న మేడారం మహా జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం సాయంత్రం రానున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారం లోని ఐ టి డి ఏ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి పూజారులు, వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ రీ డెవలప్ మెంట్ ప్లాన్ ను ఆర్కియాలజిస్ట్, వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనులు ఏ ఏ దశలో ఉన్నయో వివరాలను మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మేడారం శాశ్వత అభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఫలితంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతర లోపు మొదటి విడత పనులను పూర్తి చేయాలని అన్నారు. గద్దల ప్రాంగణం విస్తీరణ గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెల స్థలం మార్పులు క్యూ లైన్ ల విస్తరణ నూతన మీడియా పాయింట్ భవనం ముఖ్యమంత్రి అతిధి భవనం పూజారుల వసతి భవనం తదితర నిర్మాణాల కు త్వరిత గతిన టెండర్లు పూర్తి చేయాలన్నారు. భక్తులకు సులువైన దర్శనం కలిగే విధంగా గద్దలను వరుస క్రమంలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వందల సంవత్సరాల నిలిచేలా గిరిజన దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.మేడారం మహా జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలనీ,అన్ని పనులు నాణ్యతతో శాశ్వతంగా నిలిచే విధంగా ఉండాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలనీ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
### ఆగస్టు 30 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు అందించాలి.
### గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్ ):**సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లాలోని గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డుల లో ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని, ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు .ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయం లో అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగు తుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నార

## బీబీనగర్ పెద్ద చెరువును పరిశీలించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు





**రాచకొండ, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 29, (పీపుల్స్ న్యూస్ ) :** బీబీనగర్ పెద్ద చెరువును శుక్రవారం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సందర్శించి గణేష్ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నిమర్జన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సలహాలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీలు ఆక్షాన్ష్ యాదవ్, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, ఏసీపీ రాహుల్ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, బీబీనగర్ సిఐ ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ భువనగిరి సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు.

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకో నున్నట్లు వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, ధామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అలాగే మంత్రి తుమ్మల వరదల కారణంగా జరిగిన పంట నష్టంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. (శుక్రవారం) సాయంత్రానికి నిర్దిష్టమైన లెక్కలతో పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం వరద బాధిత ప్రాంతాల కలెక్టర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి నిధులు ఖర్చు చేయాలి

**కట్టంగూర్, ఆగస్టు 23 :** గత బీఅర్ఎస్ ప్రభుత్వంలో నకిరేకల్ నియోజకవర్గానికి మంజూరైన సుమారు రూ.150 కోట్ల నిధులను రాజకీయాలకు అతీతంగా ఖర్చు చేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎక్కడైతే మంజూరైన నిధులు మార్చకుండా అక్కడే ఖర్చు చేసి పనులను పూర్తి చేయాలన్నారు. కేసీఆర్ గ్రామ పంచాయతీలకు అందజేసిన ట్రాక్టర్లు వినియోగంలో లేకుండా పోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలో అమృత పథకం కింద రూ.5 కోట్లు మంజూరు చేయించానని, ఆ పనులు ఇప్పటికి మొదలు కాలేదన్నారు. చంద్రబాబు కనుసన్నల్లో రేవంత్ పాలనగతంలో వర్షాలు వచ్చినప్పుడు కేసీఆర్ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బీఆర్ఎస్ శ్రేణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టేవారన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల దోపిడీ అంటూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానందతో కలిసి సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రభుత్వం సోషల్ మీడియాలో లీక్ చేసింది. కాళేశ్వరం నీళ్ళతోనే తెలంగాణ పంటల సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలో నిలిచింది. కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవాలు ప్రజలకు చెప్పాలని స్పీకర్‌ను కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే అవకాశం బీఆర్ఎస్‌కు అసెంబ్లీలో ఇవ్వాలని కోరాము. మాకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే అవకాశం ఇస్తే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.

## సత్ప్రవర్తనతో ఆదర్శవంతంగా జీవించాలి : ఎస్పీ నరసింహ

**కోదాడ, ఆగస్టు 29 :** కోదాడ సబ్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లు, గంజాయి సేవించేవారు, అమ్మకం, రవాణాదారులు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే ప్రతి ఒక్కరు తమ పాత అలవాట్లను మానుకుని సత్ప్రవర్తనతో ఆదర్శంగా జీవించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ హితవు పలికారు. శుక్రవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ సబ్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువతకు నిర్వహించిన కౌన్సిలింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాత్కాలిక సుఖం కోసం చెడు అలవాట్లకు లోనై కుటుంబ సభ్యులను ఇబ్బంది పెడుతూ తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

## స్కూల్ వాహనాలను ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించేలా స్కూళ్ల యాజమాన్యాలు ప్రోత్సహించాలి

### సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డా. గజారావు భూపాల్.

**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఆగస్టు 29, (పీపుల్స్ న్యూస్ )** స్కూల్ వాహనాలను ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించేలా స్కూళ్ల యాజమాన్యాలు ప్రోత్సహించాలని సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డా. గజారావు భూపాల్ అన్నారు. శుక్రవారం స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ కు సంబంధించిన ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మాదాపూర్ జోన్ పరిధిలోని స్కూల్లో యాజ మాన్యాలతో సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డా. గజారావు భూపాల్, ఇతర ట్రాఫిక్ సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్ల వినియోగం తగ్గించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రద్దీ ఎక్కువ గా వుండే సమయాల్లో స్కూల్ పక్కన, యూ-టర్న్ తీసుకునే ప్రాంతాల్లో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఉంది. తదనుగుణంగా స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ వాహనాలకు ప్రణాళిక వేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఒకే మార్గంలో ఎక్కువ స్కూల్ వాహనాల రద్దీ పెరగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గిస్తే, స్కూల్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గే అవకాశం ఉందన్నారు. స్కూల్ సమయాల వేళలో వ్యత్యాసం పాటించడం వలన రోడ్లపై వాహనాల రద్దీని తగ్గించవచ్చునని



తెలిపారు. స్కూల్ యాజమాన్యాలు కార్ పోలింగ్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా వాహనాల రద్దీని తగ్గించే అవకాశం ఉందన్నారు. బస్సు డ్రైవర్లకు నిరంతరం ఆల్కహాల్ పరీక్షలు నిర్యాహించాలి. తద్వారా విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం కల్పించవచ్చునని తెలిపారు. స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయా సంబంధిత స్కూలు యాజమాన్యాలు స్పష్టమైన ప్రయాణ మార్గాలు, మార్గదర్శకాలు సూచించాలన్నారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు , ట్రాఫిక్ పోలీసులు కలిసి సమర్థవంతమైన, సురక్షిత ట్రాఫిక్ నిర్వహణలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. ఈ సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ ఎస్సీ సీఈఓ నావేద్ ఖాన్, శాంతా మరియా ఇంటర్నేషనల్ స్కూల్, ఫినిక్స్





గ్రీన్స్ ఇంటర్నేషనల్ స్కూల్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్ నార్సింగి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నానక్ రామ్ గూడ, చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ మజీద్ బండ, మెరీడియన్ స్కూల్ మాదాపూర్, ఓక్ రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నానక్ రామ్ గూడ, ఎన్ఎఎస్ఆర్ స్కూల్ గచ్చిబౌలి, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, తదితర స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ప్రభుత్వం బట్టలు విప్పేందుకు సిద్ధంగా ఉన్నాం : ఎమ్మెల్యే వివేకానంద

**హైదరాబాద్ :** ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలు విప్పేందుకు సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎలాంటి చర్చకైనా బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన తేల్చిచెప్పారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడారు. ఉత్తర తెలంగాణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. సీఎం రేవంత్ రెడ్డి బురద రాజకీయం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీపైన బురదచల్లడానికి రేవంత్ రెడ్డి అసెంబ్లీని రాజకీయ వేదికగా వాడుకుంటున్నారు. అకాల వర్షాలు, వరదలతో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ప్రజలను, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టేందుకు పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి అడ్డం పెట్టుకున్నారు. రాష్ట్రంలో వరదలు వస్తే సీఎం బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. తెలంగాణ హెలికాప్టర్‌ను రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారానికి రేవంత్ రెడ్డి పంపించారు. రేవంత్ రెడ్డికి అధిష్టానం మాత్రమే ముఖ్యం, ప్రజలు ముఖ్యం కాదు. అసెంబ్లీ సమావేశాలతో ప్రభుత్వం సాధించేది ఏంటి..? అని



వివేకానంద నిలదీశారు. ఏరియల్ వ్యూను సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలకు వాడుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి వింతగా ఉంది. వరదలకు రేవంత్ రెడ్డి హారతి పడుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడానికి వెళ్లిన రేవంత్ రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుపై బురదజల్లే ప్రయత్నం చేశారు. ఓయూ పర్యటనలోను కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి బురదచల్లారు. అసెంబ్లీలో ఎలాంటి చర్చకు అయినా బీఆర్ఎస్ సిద్ధంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అంశంలో కమిషన్ వేసి తోకముడుచుకుంది. ఫార్ములా ఈ కార్ రేస్‌పై అసెంబ్లీలో చర్చ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తే ప్రభుత్వం పారిపోయింది. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మైక్ కట్ చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మైక్ కట్ చేయకుండా అవకాశం ఇవ్వాలి. అసెంబ్లీలో ప్రభుత్వం బట్టలు విప్పేందుకు బిఆర్ఎస్ సిద్ధంగా ఉంది. యూరియాతో రైతులు, వరదలతో ప్రజలు రోడ్డు మీద ఉన్నారు. ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీపై ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటాం. ప్రభుత్వానికి కోర్టుల్లో చివాట్లు ఎదురవుతున్నాయి అని వివేకానంద తెలిపారు.

## అసెంబ్లీ సమావేశాలు భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీఏడీ సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, ఏడీజీ, లా ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సీపీ (లా - ఆర్డర్)- విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. రేపటి నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వ,



అధికారులు సహకారం అందించాలి. గౌరవ సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలి. శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలి. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే భారీ వర్షాలు కురిసి కొన్ని రూట్లలో రోడ్లు దెబ్బతిన్నాయి. ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని గౌరవ సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విధంగా సహకరించాలి. సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలి, తద్వారా సమావేశాలు సజావుగా జరుగుతాయని స్పీకర్ పేర్కొన్నారు. కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహిం చేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలి. అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలి. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధా నాలు పంపించాలి. తెలంగాణ పోలీసు దేశంలోనే సమర్ధవంత మైనది, మంచి పేరు ఉన్నది. మీ ఆధ్వర్యంలో శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగే విధంగా సహకరించాలి అని సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తాం. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవస రమైన అధికారులను అందుబాటులో ఉంచుతాం. సభా నిర్వాహ ణకు ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగే విధంగా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకరిస్తాం అని ఆయన స్పష్టం చేశారు.

## మార్వాడీ గో బ్యాక్ ప్రచారంపై స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ

**సికింద్రాబాద్:** ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 'మార్వాడీ గో బ్యాక్' అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. కొన్ని సంఘాలు ఈ ప్రచారం జోరుగా చేస్తున్నాయి. తెలంగాణలో ఆర్థిక దోపిడీకి మార్వాడీలో కారణం అవుతున్నారని, గుజరాత్‌కు చెందిన వాళ్లు తెలంగాణలో వ్యాపారాలను శాసిస్తున్నారని కొంతమంది ఆరోపిస్తున్నారు. అయితే ఈ 'మార్వారీ గో బ్యాక్' ప్రచారంపై తాజాగా ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. మార్వాడీ గో బ్యాక్ ప్రచారానికి అంత ప్రాముఖ్యత ఇవ్వకూడదని ఒవైసీ అన్నారు. "కొన్ని సోషల్ మీడియా ప్రచారాలు జరుగుతున్నాయని నా దృష్టికి వచ్చింది. దానికి ప్రాముఖ్యత ఇవ్వాలని నేను అనుకోను అని ప్రచారంపై తన స్పందన గురించి అడిగినప్పుడు ఆయన మీడియా ప్రతినిధులతో అన్నారు. కొన్ని సమస్యలు తలెత్తుతాయి కొన్ని



సమస్యలు అక్కడక్కడ జరుగుతూనే ఉంటాయి, మీరు దానిని ఆ స్థాయికి విస్తరించాలనుకుంటే, అది మంచిది కాదు అని ఎంపీ అన్నారు. స్థానిక వ్యాపారులు, కొన్ని సంస్థలు, ముఖ్యంగా దళిత కార్యకర్తలు, రాష్ట్రంలో 'మార్వారీ గో బ్యాక్' ప్రచారానికి మద్దతు ఇస్తున్నారు. మార్వాడీ వ్యాపారులు కల్తీ వస్తువులు, నకిలీ ఉత్పత్తులను అమ్ముతున్నారని, దీనివల్ల స్థానిక వ్యాపారులకు భారీ నష్టం వాటిల్లిందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌లోని ఒక ఆభరణాల దుకాణం యాజమాన్యం కారు పార్కింగ్ విషయంలో జరిగిన వివాదంలో ఒక అణగారిన వర్గానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన తర్వాత ఈ ప్రచారం ప్రారంభమైంది. మార్వారీలు అనైతిక పద్ధతులను అవలంబిస్తున్నారని, స్థానిక వ్యాపారవేత్తలకు నష్టాన్ని కలిగిస్తున్నారని ఆరోపిస్తూ వాణిజ్య సంఘాలు, దళిత సంస్థలు 'మార్వారీ గో బ్యాక్' ప్రచారాన్ని ప్రారంభించిన తర్వాత ఈ సమస్య ఊపందుకుంది. మార్వారీ గో బ్యాక్' ప్రచారానికి మద్దతుగా ఆగస్టు 22న తెలంగాణలోని పలు జిల్లాల్లో బంద్ పాటించారు.

## 'నంబర్ ట్రిక్' - చలాన్ల నుంచి తప్పించుకునేందుకు ప్రయాణికుల కొత్త ఎత్తుగడ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో పోలీసులు వాహన తనిఖీలు పెంచారు. హెల్మెట్ ధరించకపోయినా, స్పీడ్‌గా వెళ్లినా జరిమానాలు విధిస్తున్నారు. ఈ జరిమానాలు తప్పించుకోవడానికి కొందరు వ్యక్తులు నెంబర్ ప్లేట్ కాకుండ, ఆ మొత్తం నెంబర్లో నుంచి ఓ అంకెను తొలగించి, రాజకీయ పార్టీలు, నాయకుల పేర్లు, నినాదాలు ముద్రించుకుని నడుపుతున్నారు. అయితే ఇలా చేసి పోలీసులకు చిక్కినప్పుడు సమాధానం చెప్పలేకపుతున్నారు. దీంతో నెంబర్ ప్లేట్ సరిగ్గా కనిపించకుండా ఉండానికి పేపర్ అంటించడం లేదా మట్టి రాస్తున్నారు. అది కనిపించదు అలాగే



వాళ్లు ఎలా వెళ్లినా చలాన్ పడదని అనుకుంటారు. నెంబర్ ప్లేట్ కనిపించకుండా నానా విధాలుగా : కొందరైతే నెంబర్ ప్లేట్ కనిపించకూడదని కాలు అడ్డం పెడుతుంటారు. వెనక్కి తిరిగి నెంబర్? ప్లేట్?పై చేతులు పెడ్తారు. ఇలా చేసినప్పుడు బ్యాలెన్స్ తప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్నిసార్లు లేకపోతే ఆరు నెంబర్ ఉంటే ఆరులో సగం కనిపించేలా మిగత దాన్ని పేపర్?తో కవర్ చేస్తారు. వాటికి క్లిక్ మనిపించినా సెర్చ్? చేస్తే వాహనం ఎవరిదో అన్న విషయం తెలియదు. నెంబర్ కూడా తప్పు అని చూపిస్తుంది. సాధారణ ప్రజలకు జరిమానాలు

# సీబీఐపై షర్మిల షాకింగ్ కామెంట్స్



**అమరావతి, ఆగస్టు 29:** వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన కామెంట్స్ చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆమె.. వివేకా హత్య విషయంలో మళ్లీ దర్యాప్తు ఎందుకు చేపట్టవద్దని ప్రశ్నించారు. వై నాట్? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఒకటే పోరాటం అని.. ఇంత వరకు న్యాయం జరుగలేదన్నారు. సునీత పోరాటంలో న్యాయం ఉందన్నారు. జగన్ మోదీకి దత్తపుత్రుడు అంటూ సంచలన కామెంట్స్ చేశారు. మోదీ చేతిలో సీబీఐ కీలు బొమ్మ అని.. జగన్ కోసం మోదీ సీబీఐ గొంతు నొక్కారని అన్నారు.జగన్ కోసం అవినాష్ రెడ్డిని కూడా కాపాడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. నిజంగా సీబీఐ అనుకుంటే ఎప్పుడో దోషులకు శిక్ష పడేదన్నారు. వివేకా హత్య కేసులో అన్ని ఆధారాలు ఉన్నాయని.. గూగుల్ మ్యాప్ లొకేషన్లు కూడా ఉన్నాయని షర్మిల పేర్కొన్నారు. వైఎస్ వివేకా హత్య జరిగినప్పుడు అవినాష్ రెడ్డి సంఘటనా స్థలంలో ఉన్నాడని.. ఇందుకు సంబంధించి సాక్ష్యాధారాలు కూడా ఉన్నాయని షర్మిల తెలిపారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ.. న్యాయం ఎందుకు జరుగడం లేదని ప్రశ్నించారామె. సీబీఐ విచారణ సరిగా లేదంటూ సునీత చేసిన ఆరోపణలు నిజముందన్నారు.

# పర్యాటకులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు

**విశాఖపట్నం, ఆగస్టు 29:** విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని గత పాలకులు చెబితే అవసరం లేదని మీరు తీర్పిచ్చారంటూ ప్రజలనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రహదారులపై గుంతలు పెట్టిన పాలకులు.. వాటిల్లోనే కొట్టుకు పోయారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో డబుల్ డెక్కర్ బస్సులను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన డబుల్ డెక్కర్ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భారత్‌కు టెక్నాలజీ హబ్‌గా విశాఖపట్నం నగరం ఎదుగుతోందన్నారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు.విశాఖపట్నంలో డేటా సెంటర్, సీ కేబుల్ వేస్తామని.. ఈ కేబుల్ ద్వారా ఈ నగరంతో మిగతా ప్రపంచం అనుసంధానం అవుతుందని తెలిపారు. అలాగే మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖపట్నం ఎంపికైందని గుర్తు చేశారు. ఈ విశాఖ నగరం.. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై నగరాలతో పోటీ పడుతోందని వివరించారు. విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని..రైతుల కోసం అంతర్జాతీయంగా కొత్త మార్కెట్లను అన్వేషిస్తున్నామని చెప్పుకొచ్చారు. కర్నూలు జిల్లాలోని



ఓర్వకల్ డ్రోన్ సిటీగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఏపీలో 9 ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు ఉన్నాయని వివరించారు. ఇది మనమం తా గర్వపడే అంశమని ఆయన పేర్కొన్నారు.ఇక ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో ప్రయాణించే పర్యాటకుల సౌలభ్యం కోసం సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రూ.250 రూపాయలకే 24 గంటల పాటు ఈ టికెట్టు వర్తించేలా ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. పర్యాటకులంతా పర్యావరణ హితంగా వ్యవహరించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మన తీరప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రజలకు ఈ సందర్భంగా ఆయన సూచిం చారు. ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించేలా ఈ బీచ్‌లు నిర్వహించేందుకు సహకరించాలంటూ పౌరులకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ బస్సు లు నడవనున్నాయి. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు బీచ్ రోడ్డులో ఈ బస్సులు తిరగనున్నాయి. మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ప్రయాణించనున్నాయి. 24 గంటల పాటు ప్రయాణించేలా టికెట్ ఛార్జీని రూ.500గా నిర్ణయించారు. అయితే పర్యాటకుల సౌలభ్యం కోసం అందులో సగం మొత్తాన్ని రాష్ట్ర భరిస్తుంది.

# తాడిపత్రికి పెద్దారెడ్డి వెళ్లేందుకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్




**ఢిల్లీ, ఆగస్టు29:** తాడిపత్రికి వెళ్లేందుకు కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు కొనసాగుతాయని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది సుప్రీంకోర్టు. కేతిరెడ్డి పెద్దారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టింది జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం.ఈ సందర్భంగా పెద్దారెడ్డి పిటిషన్‌పై విచారణను ముగించింది సుప్రీంకోర్టు. పెద్దారెడ్డి భద్రతకు అవసరమైన అన్ని ఖర్చులు తామే భరిస్తామని కోర్టుకు చెప్పారు పెద్దారెడ్డి తరపు న్యాయవాదులు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఈ విచారణ ముగించింది.

# టీడీఆర్ బాండ్ల అవకతవకలపై హై లెవెల్ దర్యాప్తు చేపట్టండి

**తిరుపతి, ఆగస్టు29 :** తిరుపతి టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై దర్యాప్తు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలుగుదేశం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను రాంగోపాల్ రెడ్డి ప్రస్తావించారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో వందల కోట్ల టీడీఆర్ కుంభకోణం జరిగిందని తెలిపారు. బాండ్ల స్కాంలో మోసం, అవినీతి గురించి అనేక ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని గుర్తుచేశారు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి.తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీడీఆర్ బాండ్లలో అవినీతి జరిగిందని ఇటీవల ఆరోపించారని గుర్తుచేశారు. ఒక రాష్ట్ర స్థాయి అధికారిణికి ఈ డబ్బు అంతా



చేరిందని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేశారని వివరించారు. టీడీఆర్ బాండ్లలో వందల కోట్ల కుంభకోణం జరిగిందని చెబుతూ... అంతిమ లబ్ధిదారుడు పేరు చెప్పకుండా భూమ న దాచి పెట్టారని తెలిపారు. అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యేనే కీలక పదవిలో ఉన్న అధికారిణిపై ఆరోపణలు చేశారని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై ఏపీ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు రాంగోపాల్ రెడ్డి. టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో కీలక అధి కారిణి ఎవరు..? ఆమె పాత్ర ఏమిటనే అంశంపై ఏపీ ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కోరారు.

# విశాఖలో దగ్ధమైన ఆర్టీసీ బస్సు ప్రయాణికులు సేఫ్



**విశాఖపట్నం:** విశాఖపట్నంలో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సుదగ ్ధమైంది. కూర్మన్నపాలెం నుంచి విజయనగరానికి బస్సు వెళ్తున్నది. ఈ క్రమంలో విశాఖలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న శాంతిపురం వద్దకు రాగానే బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పొగలను గమనించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేశారు. ప్రయాణికులందర్నీ దించేశారు. క్రమంగా మంటలు వ్యాపించడంతో అంతా చూస్తుండగానే బస్సు పూర్తిగా కాలిపోయింది.అయితే పక్కనే పెట్రోల్ బంక్ ఉండటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అయితే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపుచేశారు. అయితే అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు తెలుస్తున్నది. కాగా, ప్రమాదంలో ప్రయాణికులకు ఎలాంటి ప్రాణహాని జరుగలేదని ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు వెల్లడించారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నామని తెలిపారు.

# రుషికొండను వ్యక్తిగత అవసరాల కోసం వాడారు జగన్‌పై పవన్ కల్యాణ్ ఫైర్

**విశాఖపట్నం, ఆగస్టు29 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నివాసం ఉండటానికే రుషికొండ ప్యాలెస్‌ను కట్టారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. రుషికొండపై జగన్ మాఫియా దందాలు చేసిందని ఆరోపించారు. రుషికొండ టూరిజం రిసార్ట్‌ను తన స్వలాభం కోసం జగన్ వాడుకున్నారని విమర్శించారు పవన్ కల్యాణ్.(శుక్రవారం) రుషికొండ టూరిజం రిసార్ట్‌ను పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. రుషికొండ టూరిజం రిసార్ట్‌ను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన స్వలాభం కోసం వాడుకున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఈ రిసార్టును మేజర్‌గా ఎలా వినియోగించాలో కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.ఈ టూరిజం రిసార్ట్స్‌లో రెండు బ్లాక్‌ల పేరిట రూ. 90 కోట్లు ఒకదానికి, రూ. 70 కోట్లు మరోదానికి ఖర్చు చేశారని వివరించారు. టూరిజం రిసార్ట్‌లోని 7 బ్లాక్‌లకుగానూ నాలుగింటిని మాత్రమే కట్టారని తెలిపారు. రూ. 454 కోట్లతో



నాలుగు బ్లాక్‌లకు ఖర్చు చేశారని వెల్లడించారు పవన్ కల్యాణ్.గతంలో తమను రుషికొండకు రానివ్వలేదని... ఎన్నో అడ్డంకులు సృష్టించారని మండిపడ్డారు. గతంలో రిసార్ట్స్ నుంచి సంవత్సరానికి రూ.7 కోట్ల ఆదాయం టూరిజం శాఖకు వచ్చేదని వెల్లడించారు. ప్రస్తుతం కేవలం కరెంట్ బిల్లే సంవత్సరానికి రూ. 15 లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోందని స్పష్టం చేశారు. రిసార్ట్‌లో మిగతా బ్లాక్‌ల గురించి ఇంకా మాట్లాడనవసరం లేదని చెప్పుకొచ్చారు. ఇప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగిందని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.రిసార్ట్ లోపల పెచ్చులు ఉడిపోతున్నాయని.. కొన్ని బ్లాక్‌లు లీకేజ్ అవుతున్నాయని తెలిపారు. జగన్ నివాసం ఉండటానికి మాత్రమే రుషికొండ రిసార్ట్ కట్టారని... కానీ కూటమి ప్రభుత్వంలో దీనిని టూరిజం కింద ఎలా అభివృద్ధి చేయాలన్నది ఆలోచిస్తున్నామని తెలిపారు. మేజర్‌గా ఈ నిర్మాణాన్ని ఎలా ఉపయోగించాలో ఆలోచన చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ముందుగా రుషికొండ టూరిజం రిసార్ట్‌ను క్లీన్ చేయించాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# టీడీపీ ఎమ్మెల్యే హత్యకు కుట్ర



**నెల్లూరు,ఆగస్టు 29:** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకి భారీ కుట్ర పన్నినట్లు ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో సంచలనం మారింది. ఎమ్మెల్యే కోటంరెడ్డిని హత్య చేయాలని ఐదుగురు రౌడీ షీటర్లు మాస్టర్ ప్లాన్ వేసినట్లు సమాచారం. ఈ హత్య మాస్టర్ ప్లాన్ వెనుక రౌడీ షీటర్ శ్రీకాంత్‌తోపాటు అతడి ముఖ్య అనుచరుడు జగదీష్ ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా.. విపరీతంగా మద్యం సేవించి.. ఈ ప్లాన్ గురించి రౌడీషీటర్లు జగదీష్, మహేష్, వినీత్‌తోపాటు మరో ఇద్దరు సదరు వీడియోలో చర్చిస్తున్నట్లు సమాచారం.అయితే ఈ హత్య కుట్ర వెనుక వైసీపీ పెద్దల హస్తముందని టీడీపీ శ్రేణులు సందేహం వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాకుండా.. వైఎస్ వివేకా హత్య తరహాలోనే ఎమ్మెల్యే కోటంరెడ్డిని అంతమొందించాలని కుట్రపన్నారనే చర్చలు జరుగుతున్నాయి. ఈ సదరు వీడియో వ్యవహారంపై ఐదురోజుల కిందట పోలీసులకు తెలిసందని.. కానీ వారు స్పందించలేదని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి.పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నాయి. ఇక ఎమ్మెల్యేకోటంరెడ్డిని హతమారిస్తే.. రానున్న ఎన్నికల్లో గూడూరు, సూళ్లూరుపేటలో ఒక టికెట్ ఇస్తామని వైసీపీ పెద్దలు హామీ ఇచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా.. ఎమ్మెల్యేకోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని హతమారిస్తే

# పిన్నెల్లి బ్రదర్స్‌కి బిగ్ షాక్

**అమరావతి, ఆగస్టు 29:** పిన్నెల్లి సోదరులకు హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. బెయిల్ విషయంలో ఊరట దక్కలేదు. టీడీపీ నేతల జంట హత్య కేసులో పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. మాచర్లకు సమీపంలో జరిగిన జంట హత్యల కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వెంకటరామిరెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం.. కొట్టివేసింది. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పరారీలో ఉన్నాడు.అసలేం జరిగింది..పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ లీడర్స్ జవిశెట్టి కోటేశ్వరరావు, జవిశెట్టి వెంకటేశ్వర్లు దారుణ హత్యకు గురయ్యారు. వీరి హత్యలో పిన్నెల్లి సోదరుల హస్తం ఉందని పోలీసుల విచారణలో తేలడంతో.. కేసు నమోదు చేశారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధువుల ఫిర్యాదుతో పిన్నెల్లి బ్రదర్స్ సహా హత్యతో ప్రమేయం ఉన్న నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా జవిశెట్టి శ్రీను ఎలియాస్ బొబ్బిలి, ఏ2గా తోట



వెంకట్రామయ్య, ఏ3గా తోట గురవయ్య, ఏ4గా దొంగరి నాగరాజు, ఏ5గా తోట వెంకటేశ్వర్లు, ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పేర్లను చేర్చారు.అయితే, టీడీపీ నాయకులు జవిశెట్టి కోటేశ్వరరావు, జవిశెట్టి వెంకటేశ్వర్లు హత్యలో పిన్నెల్లి బ్రదర్స్ ప్రమేయం ఉందని.. ఇందుకు సంబంధించి పక్కా ఆధారాలు ఉన్నాయని పోలీసుల తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపించారు. బాధితులను హత్య చేసేందుకు పక్కా పథకం వేశారని.. ఇందుకు సంబంధించి టెక్నికల్ ఎవిడెన్స్ అన్నీ సేకరించామని పోలీసులు తెలిపారు. నిందితులిద్దరూ రాజకీయంగా, ఆర్థికంగా బలవంతులనీ.. వారికి బెయిల్ ఇస్తే కేసు విచారణను ప్రభావితం చేసే అవకాశం ఉందని పోలీసుల తరఫున న్యాయవాది కోర్టుకు వివరించారు. ఆగస్టు 21న ఈ కేసులో విచారణ జరుగగా.. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పును ఆగస్టు 29కి వాయిదా వేసింది. ఆ మేరకు నేడు పిన్నెల్లి బ్రదర్స్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది.

# లిక్కర్ స్కాం పైలా దిలీప్ షాకింగ్ పిటిషన్



**విజయవాడ:** లిక్కర్ స్కాం కేసులో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ30 నిందితుడిగా ఉన్న పైలా దిలీప్, ఏసీబీ కోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశాడు. పైలా దిలీప్ తన పిటిషన్‌లో సంచలన ఆరోపణలు చేశారు.తన తల్లిని పోలీసులు బెదిరిస్తున్నారని పేర్కొన్నాడు. తాము నివాసంగా ఉండే ఇంటి నిర్మాణానికి లిక్కర్ స్కాం డబ్బు ఉపయోగించామని ఒప్పుకోవాలంటూ పోలీసులు ఒత్తిడి చేస్తున్నారని వెల్లడించాడు. తనపై దుష్ప్రచారం చేస్తూ కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్నారన్న ఆరోపణలు చేశాడు.ఈ పిటిషన్‌పై స్పందించిన ఏసీబీ కోర్టు, సంబంధిత పోలీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కేసులో వాదనలు విన్న అనంతరం, తదుపరి విచారణను సెప్టెంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది.గత కొన్నిరోజులుగా ఆంధ్రప్రదేశ్‌ను కలకలం రేపుతున్న లిక్కర్ స్కాం కేసులో ఇప్పటికే పలువురు అధికారులు, రాజకీయ నేతలు, వ్యాపారులు విచారణను ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో పెద్ద మొత్తంలో స్కాం జరిగినట్లు బయటపడిన నేపథ్యంలో విచారణ మరింత వేగవంతమవుతోంది.

# ఫ్రీ బస్సు పథకంపై వైసీపీ కొత్త కుట్ర

**అమరావతి, ఆగస్టు 29:** అధికారం పోవడంతో ఆగమాగం అయిపోతున్న వైసీపీ నేతలు.. నిత్యం ఏదోరకంగా కుట్రలకు తెర లేపుతున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు స్కీమ్‌ను సైతం నిర్వీర్యం చేసేలా కుట్రలకు తెరలేపారు వైసీపీ నాయకులు. ప్రయాణికుల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందంటూ వైసీపీ కుట్రలు చేస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ ఊదరగొట్టిన చంద్రబాబు ప్రభుత్వం.. తగినన్ని బస్సులను కేటాయించడం లేదంటూ అసత్య ప్రచారాలు చేస్తోంది. మొదటి నుంచి అసత్యాలనే నమ్ముకున్న వైసీపీ నేతలు.. స్త్రీ శక్తి పథకంపైనా అసత్యారోపణలు చేస్తోంది. సోషల్ మీడియాతో ఇష్టమొచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.విశాఖపట్నంలో కుర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న బస్సులో 99 మంది మహిళలతో కలిపి మొత్తం 130 మంది ప్రయాణించారంటూ వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అంతేకాదు.. ఓవర్ లోడ్ కారణంగా బస్సులో మంటలు అంటూ



సొంత కవిత్వాలు అల్లేస్తున్నారు. ఏదైనా జరగరానిది జరిగి ఉంటే ఎవరు బాధ్యులు అంటూ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారు.వాస్తవానికి రాష్ట్ర వ్యాప్తంగా 11,448 బస్సులలో 8,458 సర్వీసులను మహిళల ఉచిత ప్రయాణానికి కేటాయించింది కూటమి సర్కార్. అంటే 74 శాతం బస్సులను ఉచిత ప్రయాణా నికే కేటాయించారు. ఇంత భారీ స్థాయిలో బస్సులు కేటాయించినప్పటికీ.. వైసీపీ శ్రేణులు మాత్రం స్త్రీ శక్తి పథకంపై తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నారు. అసలు బస్సులే కేటాయించలేదంటూ సోషల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేస్తున్నారు.వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలపై కూటమి పార్టీల నేతలు సైతం తీవ్రంగా స్పందిస్తున్నారు. వైసీపీ మొదటి నుంచి అసత్య ప్రచారాలకు కేరాఫ్ అని అన్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించొద్దని సూచిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు కూటమి పార్టీల నేతలు చెబుతున్నారు.

# ఉత్తరాదిలో భారీ వర్షాలు హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలు రద్దు




**తిరువనంతపురం:** తమిళనాడులోని కన్యాకుమారి నుంచి జమ్మూకశ్మీర్‌లోని కాత్రా వరకు ప్రయాణించే హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలును రద్దు చేసినట్లు దక్షిణ రైల్వే ప్రకటించింది. ఇవాళ కన్యాకుమారి నుంచి మధ్యాహ్నం 2.15 నిమిషాలకు ఈ రైలు బయలుదేరాల్సి ఉన్నది. అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో భీకర వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైలును రద్దు చేశారు. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌లో వర్షాల వల్ల రైలు సేవలకు అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే.కథువా.. మాదోపూర్ పంజాబ్ లైన్‌లో రైల్ జామ్ ఏర్పడింది. ఈ ప్రాంతంలో వర్షం వల్ల రైల్వే ట్రాక్‌కు డ్యామేజ్ జరిగింది. ఈ నేపథ్యంలోనే హిమసాగర్(ట్రైన్ నెంబర్ 16317) విక్లీ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ రైలు కన్యాకుమారి నుంచి శ్రీ మాతా వైష్ణవో దేవి కాత్రాకు వెళ్తుంది. సాధారణ కేరళ ప్రజలు ఈ రైలుపై ఎక్కువగా ఆధారపడుతుంటారు. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు ఎస్ఎంఎస్ అలర్ట్‌లు, సోషల్ మీడియా పోస్టుల ద్వారా అప్‌డేట్ చేసినట్లు తిరువనంతపురం రైల్వే స్టేషన్ పీర్వో తెలిపారు.హిమసాగర్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు వర్షాల వల్ల అనేక రైళ్లను రద్దు చేశారు. జమ్మూలో వానలు, వరదల వల్ల కాత్రాకు వెళ్లే సుమారు 38 రైళ్లను రద్దు చేసినట్లు ఢిల్లీలోని రైల్వేశాఖ పేర్కొన్నది. హిమసాగర్ రైలు సుమారు 3800 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. దేశంలో అత్యంత ఎక్కువ దూరం ప్రయాణించే రైలు ఇదే. త్రికూట పర్వతాల్లో ఉన్న వైష్ణోదేవి ఆలయానికి ప్రస్తుతం రిజిస్ట్రేషన్లను కూడా నిలిపివేశారు.

# రియల్టర్‌ను కిడ్నాప్ చేసిన కేసులో మాజీ ఎమ్మెల్యే, ఐపీఎస్ అధికారి సహా 14 మందికి జీవిత ఖైదు



**అహ్మదాబాద్ :** 2018 సంచలనం సృష్టించిన బిట్‌కాయిన్ స్కామ్, కిడ్నాస్ కేసులో గుజరాత్‌లోని అహ్మదాబాద్ సిటీ సెషన్స్ కోర్టులోని ఏసీబీ ప్రత్యేక కోర్టు కీలక తీర్పును వెలువరించింది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే నళిన్ కోటడియా, అమ్రేలి మాజీ ఎస్పీ, ఐపీఎస్ అధికారి జగదీశ్ పటేల్ సహా 14 మందికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. రాష్ట్ర రాజకీయ, పోలీస్ వ్యవస్థను కుదిపేసిన ఈ కుంభకోణంలో సూరత్ బిల్డర్ శైలేష్ భట్ కిడ్నాప్, 200 బిట్‌కాయిన్‌లను స్వాధీనం చేసుకోవడం, విడుదల చేసేందుకు రూ.32 కోట్ల డిమాండ్ చేశారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం.. అప్పటి ఎస్పీ జగదీశ్ పటేల్ నేతృత్వంలోని అమ్రేలి పోలీసు అధికారులు.. రాజకీయ ప్రముఖులు, మధ్యవర్తులతో కలిసి గాంధీనగర్ నుంచి బిల్డర్ శైలేష్ భట్‌ను కిడ్నాప్ చేసి ఓ ఫామ్‌హౌస్‌లో బందీగా ఉంచారు.రాష్ట్రం తరఫున కేసును వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అమిత్ పటేల్ మాట్లాడుతూ.. 'ఇది కేవలం స్కామ్ కాదు.. రాజకీయాలు, పోలీసులు.. అవినీతికి సంబంధించిన సంబంధం'గా పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నళిన్, జగదీశ్ పటేల్‌తోపాటు అరెస్టయిన 15 మందిలో అప్పటి అమ్రేలి ఎల్‌సీబీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అనంత్ పటేల్, సీబీఐ ఇన్‌స్పెక్టర్ సునీల్ నాయర్, న్యాయవాది కేతన్ పటేల్, వ్యాపారవేత్త కిరిత్ పలాడియా ఉన్నారు. జతిన్ పటేల్ అనే ఒక నిందితుడిని మాత్రమే కోర్టు నిర్దోషిగా విడుదల చేయగా.. మిగిలిన వారికి జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పు చట్టానికి ఎవరూ అతీతులు కారని నిరూపిస్తోందని.. యూనిఫాంలో ఉన్నవారు, ప్రభుత్వ పదవుల్లో ఉన్నవారు కూడా వ్యవస్థీకృత నేరాల్లో పాల్గొని అధికారాన్ని దుర్వినియోగం చేయలేరని సీనియర్ సీఐడీ క్రైమ్ అధికారి ఒకరు పేర్కొన్నారు.

# ట్రాఫిక్ ఆంక్షలు వాహనదారులకు కీలక సూచన



**హైదరాబాద్, ఆగస్టు 29:** గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3.00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని చెప్పారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడి గూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు. అలాగే అప్పర్ ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాల్లో అవసరాన్ని బట్టి ఆంక్షలు అమలు చేస్తామన్నారు. లిబర్టీ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు కీలక సూచన చేశారు. అలాగే కవాడిగూడ, బేగంపేట్, మినిస్టర్ రోడ్, తెలుగు తల్లిఫ్లై ఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు.ఆగస్టు 27వ తేదీన వినాయక చవితి పండగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ పండగ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని ఊరు వాడ భారీగా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇవి సెప్టెంబర్ 5వ తేదీతో ముగియనున్నాయి. అందుకోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇక ఈ నిమజ్జనం నేపథ్యంలో నగరంలో పోలీసులు భద్రతతోపాటు నిఘాను పటిష్టం చేశారు. ఈ నిమజ్జనానికి తరలి వచ్చే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

# ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్ బరస్ట్ శిథిలాల కిందే అనేక మంది



**ఉత్తరాఖండ్:** దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కురుస్తున్న కుండపోత వర్షం పలు గ్రామాలను ముంచెత్తుతోంది. తాజాగా ఉత్తరాఖండ్‌లో మరోసారి మేఘ విస్ఫోటం సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది శిథిలాల కిందే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా స్పందించారు.చమోలీ జిల్లాలోని మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారు. అలాగే పశువుల కొట్టం కూలడం వల్ల దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. ఓ జంట శిథిలాల కిందే చిక్కుకుపోయారని జిల్లా కలెక్టర్ సందీప్ తివారీ తెలిపారు. మరో జంటను శిథిలా నుంచి సురక్షితంగా కాపాడమని, కానీ వారికి తీవ్రంగా గాయలయ్యాయని నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం వల్ల 180కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. జౌలా-భదేత్ గ్రామంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంది. వరదల్లో అనేకమంది గల్లంతైనట్లు సమాచారం. అదే ప్రాంతంలోని స్యూర్ గ్రామంలో ఒక ఇల్లు దెబ్బతింది. రోడ్డుపై పార్క్ చేసిన కారు శిథిలాల్లో కొట్టుకుపోయింది. భదేత్, బగద్ధార్, తలాజ్?మణి గ్రామాల రెండు వైపులా వాగులు ఉప్పొంగి వరద ముప్పు మరింత పెరిగింది. కేదార్‌నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో ఆ గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల దృష్ట్యా రుద్రప్రయాగ్, బాగేశ్వర్, చమోలి, హరిద్వార్ జిల్లాల్లోని పాఠశాలలను మూసివేశారు.

# ఎమ్మెల్యే సంచలన కామెంట్స్ నాకు ఏం జరిగినా ఈడీ అధికారులదే బాధ్యత

## - కోర్టులో చిత్రదుర్గ ఎమ్మెల్యే వీరేంద్ర పప్పి



**బెంగళూరు:** 'నాకు ఏమైనా జరిగితే అందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంద'ని చిత్రదుర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర పప్పిపేర్కొన్నారు. అక్రమంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌ల ఆరోపణల మేరకు ఈడీ అధికారులు గత వారం దాడి చేసి రూ.12 కోట్ల నగదుతో పాటు కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.సిక్కింలో అరెస్టు చేసిన వీరేంద్రపప్పిను బెంగళూరుకు తీసుకువచ్చిన ఈడీ అధికారులు ఐదు రోజుల కస్టడీ ముగిసిన మేరకు గురువారం కోరమంగళలోని 35వ సీసీహెచ్ కోర్టు ముందు హాజరుపరిచారు. ఇదే సందర్భంలోనే న్యాయమూర్తి గజాననభట్ ముందు నిందితుడు వీరేంద్ర పలు వ్యాఖ్యలు చేశారు. తాగేందుకు కొళాయి నీరు ఇచ్చారని గాలి వెలుతురు లేని గదిలో బంధించారని, కనీసం కిటికీ కూడా లేదన్నారు. ఫుడ్ పాయిజన్‌తో శ్వాస ఆడక ఇబ్బంది పడ్డానన్నారు. కనీసం ఓ కుర్చీ లేదని ప్లాస్టిక్ కంటైనర్‌లో ఆహారం ఇస్తున్నారని తనకు ఏదైనా జరిగినా, తాను మృతిచె ందినా అందుకు ఈడీ అధికారులే కారకులన్నారు. తనపట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఇదే సందర్భంలోనే వీరేంద్ర తరుపు న్యాయవాదులు కనీస సౌకర్యాలు సమకూర్చాలని వాదించారు. పరిశీలిస్తామంటూ న్యాయమూర్తికి వివరించారు.

# జెండా కర్రలతో కొట్టుకున్న బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు



**పాట్నా:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై బిహార్‌లోని దర్భంగాలో జరిగిన కాంగ్రెస్ కార్యక్రమంలో అనుచిత వ్యాఖ్యల వ్యవహారం అట్టుడికింది. పాట్నాలోని కాంగ్రెస్ కార్యాలయం వెలుపల బీజేపీ కార్యకర్తలు శుక్రవారంనాడు నిరసనకు దిగారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. పార్టీ జెండా కర్రాలతో ఉభయ వర్గాలు తలపడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.ప్రధానమంత్రి తల్లిని అవమాన పరిచిన కాంగ్రెస్‌కు తాము గట్టి సమాధానం చెబుతామని బీజేపీ నేత నితిన్ నబీన్ తెలిపారు. 'ఇందుకు ప్రతీకారం తీర్చుకుంటాం' అని అన్నారు. కాంగ్రెస్ సైతం బీజేపీపై విరుచుకుపడింది. ఈ ఘటన వెనుక ప్రభుత్వ ప్రమేయం ఉందని, నితీష్ చాలా తప్పుచేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్త డాక్టర్ అశుతోష్ అన్నారు.దర్భం గాలో.దర్భంగాలో గత బుధవారంనాడు యువజన కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీని, ఆయన తల్లిని అవమాన పరిచినట్టు ఆరోపణలు వచ్చాయి. జలేకి చెందిన కాంగ్రెస్ నేత నౌషద్ మహమ్మద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఘటనపై నౌషద్ ఆ తర్వాత క్షమాపణ చెప్పారు. ఘటన జరిగినప్పుడు తాను సమావేశంలో లేనని చెప్పారు. రఫీక్ అలియాస్ రాజా అనే వ్యక్తి ఈ ఆరోపణలు చేసినట్టు బీజేపీ ఫిర్యాదు చేయడంతో దర్భంగా పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. సిమ్రి పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరిచినట్టు దర్భంగా పోలీసులు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.క్షమాపణకు బీజేపీ నేతల డిమాండ్‌ఈ ఘటనపై బీజేపీ విరుచుకుపడింది. రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ క్షమాపణ చెప్పాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్టీ దిగజారుడుకు ఇది అద్దం పదుతుందని అమిత్‌షా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రిపైన, మరణించిన ఆయన తల్లిపైన వాడిన భాష గర్హనీయమని బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ చీఫ్ నితిష్ కుమార్ ఖండించారు.

# ఉచితంగా ఉజ్వల కనెక్షన్, రూ.550కే గ్యాస్ సిలిండర్.




**ఢిల్లీ:** వంట గ్యాస్ సిలిండర్ రాకతో సమాజంలో ఊహించని మార్పులు వచ్చాయి. వంటల్లో వేగం పెరిగింది. కట్టెల పొయ్యితో బాధ, పొగతో వచ్చే అనారోగ్య సమస్యలు తప్పాయి. ఎల్పీజీతో ఇన్ని ప్రయోజనాలున్నా.. పేదరికం కారణంగా ఇప్పటికీ చాలా మంది కొనుగోలు చేయలేకపోతున్నారు. దీనికి తోడు వంట గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరిగాయి. పేద కుటుంబాలకు గ్యాస్ సిలిండర్‌ను చేరువ చేసేందుకు, వారి ఇంటి ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ఈ పథకం కింద వంట గ్యాస్ సిలిండర్‌ను సబ్సీడీకి అందిస్తున్నారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 900 దాటగా.. కేంద్ర ప్రభుత్వం రూ. 550కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తోంది. ఈ పథకానికి ఎవరు అర్హులు ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ఏడాదికి ఈ పథకం కింద ఎన్ని సిలిండర్లు ఇస్తారు తదితర పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి.ప్రధాన మంత్రి ఉజ్వల యోజన అంటే ఏమిటిపేద కుటుంబాలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు శుభ్రమైన వంట ఇంధనాన్ని అందించడం 'ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం' ముఖ్య ఉద్దేశం. ఈ పథకం కింద లబ్ధిదారులకు రూ.550కే గ్యాస్ సిలిండర్ అందజేస్తారు. ఏడాదికి 12 సిలిండర్లు ఇస్తారు. పొగతో నిండిన కట్టెల పొయ్యిల నుంచి విముక్తి పొందడమే కాకుండా, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఈ పథకం దోహదం చేస్తుంది. 2016 మే 1న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బల్లియాలో ఉజ్వల యోజన పథకాన్ని ప్రారంభించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనిఉజ్వల యోజన కింద మొదటి దశలో దేశంలో 10 కోట్ల గ్యాస్ కనెక్షన్లను ఇచ్చారు. రెండో దశలో ( 2.0) డిసెంబర్ 2024 వరకు 2.34 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 12 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

# ఎన్నికల వేళ బిహార్‌కు రెండు వందేభారత్ రైళ్లు



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికకు సిద్ధమవుతున్న బిహార్‌లో రైల్ కనెక్టివిటీకి మరింత ఊతం ఇస్తూ అదనంగా మరో రెండు వందే భారత్ రైళ్లు రానున్నాయి. పాట్నా నుంచి ఈ రెండు రైళ్లు నడుస్తాయని, ఇప్పటికే రూట్ ప్లాన్ కూడా రూపొందించారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎప్పటి నుంచి ఈ రైళ్లు నడుస్తాయనేది ఇంకా ఖరారు కానప్పటికీ, ఈ ఏడాది చివర నుంచి సేవలు ప్రారంభిస్తాయని తెలుస్తోంది. బిహార్‌కు మోడ్రన్ వందే భారత్ స్లీపర్‌ను నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రకటించవచ్చని అంచనా వేస్తున్నారు.బిహార్‌కు రానున్న రెండు వందేభారత్ రైళ్లలో ఒకటి పాట్నా నుంచి అయోధ్య వరకూ నడుస్తుంది. ముజఫరాపూర్ మీదుగా నార్త్ బిహార్‌లో పలు టౌన్లను కలుపుతూ ఈ రైలు వెళ్తుంది. పాట్నా-అయోధ్య మధ్య 565 కిలోమీటర్ల ప్రయాణానికి 7 గంటల 45 నిమిషాలు పడుతుంది. పాటలీపుత్ర, హాజీపూర్, ముజఫర్‌పూర్, బాపుధామ్ మోతిహారి, సుహౌలి, బెట్టాయ్, నార్కటియాగంజ్, బగహ, సీస్వా బజార్, గోరఖ్‌పూర్, బస్తీ, అయోధ్య ధామ్‌లలో ఈ రైలు ఆగుతుంది. రాముని జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లేందుకు బిహార్ ప్రయాణికులకు ఈ రైలు మరింత సౌకర్యంగా ఉండనుంది. కాగా, రెండో రైలు పూర్నియా నుంచి ప్రారంభమవుతుంది. మాథేపుర, సహర్సా, ఖగరియా, హసన్‌పూర్ రోడ్, సమస్తిపూర్, ముజఫర్‌పూర్, పాటలీపుత్ర మీదుగా దానాపూర్ చేరుకుంది. రాష్ట్రంలో ఈస్ట్-టు-వెస్ట్ కనెక్టివిటీకి ఈ మార్గం ఎంతో వెసులుబాటుగా ఉండనుంది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ఢిల్లీలో ఈ రెండు రైళ్లను ప్రకటించారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ రెళు పట్టాల మీదకు వస్తాయన్నారు. ప్రయాణికుల డిమాండ్, ట్రావెల్ ఒత్తిళ్లను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు.

# బ్యూటిఫుల్ ప్రధానికి బిగ్ షాక్ షినవత్రాను తొలగిస్తూ కోర్టు తీర్పు



**థాయ్‌ల్యాండ్:** ప్రధాని పెటంగటార్న్ షినవత్రా కు గట్టి షాక్ తగిలింది. పొరుగుదేశమైన కాంబోడియా ప్రధానితో జరిపిన ఫోన్ సంభాషణపై షినవత్రాపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఆమెను సస్పెండ్ చేస్తూ ఇటీవలే తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తాజాగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆమెను పదవి నుంచి తొలగిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. ఆమె నియమాలను ఉల్లంఘించారని, రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రి పదవికి అనర్హురాలని పేర్కొంది.ఓ ఫోన్ సంభాషణలో కంబోడియా మాజీ అధినేత హున్‌సేన్‌ను 'అంకుల్' అని సంబోధించిన పెటంగటార్న్ షినవత్రా.. తమ దేశ సైనిక కమాండర్‌ను తన విరోధి అని పేర్కొనడం వివాదానికి దారితీసింది. దేశ సరిహద్దుల్లో కంబోడియాతో ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో స్వయంగా ప్రధాని తమ దేశ సైనిక కమాండర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది.దీనిపై గత నెల విచారణ చేపట్టిన కోర్టు.. కంబోడియాతో జరిగిన దౌత్య వ్యవహారంలో ప్రధానమంత్రిగా నైతికతను ఉల్లంఘించారని చెప్పడానికి తగిన ఆధారాలున్నాయని పేర్కొన్నది. ప్రధానమంత్రి పదవి నుంచి సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ కోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆమెపై చర్యలు తీసుకుంది. పదవి నుంచి తొలగిస్తూ తీర్పు చెప్పింది. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోయిన తర్వాత ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండో వ్యక్తిగా షినవత్రా నిలిచారు.నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోవడంతో.. మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర కుమార్తె అయిన పెటంగటార్న్ షినవత్రా నూతన ప్రధానిగా గతేడాది ఆగస్టులో బాధ్యతలు చేపట్టారు. 37 ఏళ్ల వయస్సులో ప్రధాని అయిన ఆమె.. దేశంలో ప్రధాని పదవి చేపట్టిన అతి పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందారు. రెండో మహిళా ప్రధానిగా కూడా చరిత్ర సృష్టించారు. అంతేకాదు, అందం, ఫ్యాషన్స్‌లోనూ స్టైల్ ఐకాన్‌గా, బ్యూటిఫుల్ పీఎంగా నెట్టింట విశేష ఆదరణ సొంతం చేసుకున్నారు. అయితే, ఓ ఫోన్ కాల్ ఆమె కొంప ముంచింది. పదవి చేపట్టిన ఏడాదికే దిగిపోవాల్సి వచ్చింది.

# రైతులకు దెబ్బమీద దెబ్బ !



ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లలో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు-తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేందప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బిఆర్ఎస్ అనాసక్తి



## ఎన్నికకు దూరంగా ఉండాలనే యోచనలో పార్టీ

**హైదరాబాద్,ఆగస్ట్29:** ఉప రా ష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండింటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అయితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. నిజానికి యూరియా సమస్య కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. దీనికి కాంగ్రెస్‌తో పెద్దగా సంబంధం లేదు. అందువల్ల అధికార పార్టీ యూరియా సరఫరా చేస్తే బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయంలో బిఆర్ఎస్ వ్యూహం ఏంటనే విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభయ సభల సభ్యులే ఓటర్లు. బిఆర్ఎస్‌ఉకు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డిలు ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీళ్లు ఎవరికి ఓటే స్తారనేది ఆసక్తికరంగా మారింది. 2022లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఎన్డిఎ కూటమి తరపున ద్రౌపది ముర్ము, ఇండియా కూటమి తరపున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ- చే యగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరిని తీసుకోబో తున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచా రం ఇటీ- వల విస్తృతంగా జరిగింది. ఇలాం టి సమయంలో ఎన్డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశారన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్టానం భావిస్తున్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కారణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉండడమే ఉత్తమం అని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కెటిఆర్ కూఅ తన సన్నిహితుల వద్ద ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అంటున్నారు. అంతెందుకు బహిరంగంగా కూడా ఆయన ఇవే వ్యాఖ్యలు చేశారు. కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకుదూరంగా ఉండడమే మంచిదనే అభిప్రాయంలో పార్టీ ఉంది.

# గిడుగు రామ్మూర్తి జయంతి

## నేడు తెలుగు భాషా దినోత్సవం

**విజయనగరం,ఆగస్ట్29:** తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడైన గిడుగు వెంకట రామమూర్తి తెలుగు కోసం ఎంతగానో కృషి చేశారు. ఆయన ఉద్యమ ఫలితంగా వాడుక భాషకు మర్యాద దక్కింది. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, తెలుగులో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడైనారు. గిడుగు రామ్మూర్తి జనవరి 22, 1940న మరణించారు. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగస్టు 29 ని 'తెలుగు భాషా దినోత్సవం' గా జరుపుకుంటున్నాము. ఆగష్టు 29, 1863న శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేట గ్రామంలో జన్మించారు. తండ్రి వీర్రాజు పర్వతాలపేట ఠాణాలో రెవెన్యూ అధికారిగా పనిచేస్తుండేవారు. చిన్న వయస్సులోనే రామమూర్తి తండ్రిని కోల్పోయారు. విజయనగరంలో మేనమామగారి ఇంట్లో ఉంటూ రామమూర్తి చదువు కొనసాగించారు. 1879లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. ఆ రోజుల్లో గురజాడ అప్పారావుకు సహాధ్యాయి... ఆరోజుల్లోనే అతనికి దగ్గర అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవరభాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకొని సవర భాష నేర్చుకున్నారు. సవరభాషలో పుస్తకాలు రాసి సొంతడబ్బుతో స్కూళ్ళు పెట్టి అధ్యాపకుల జీతాలు చెల్లించి సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశారు. మద్రాసు ప్రభుత్వం వారు ఈ కృషికి మెచ్చి 1913లో 'రావ్ బహదూర్' బిరుదు ఇచ్చారు. భాషాశాస్త్రంలో అప్పుడప్పుడే వస్తున్న పుస్తకాలు చదివి వ్యాకరణ నిర్మాణ విధానం నేర్చుకొన్నారు. ముప్ఫై అయిదేళ్ళ కృషితో 1931లో ఇంగ్లీషులో సవరభాషా వ్యాకరణాన్ని, 1936లో సవర-ఇంగ్లీషు కోశాన్ని నిర్మించారు.



# ఆయల్‌పామ్‌కు అనుకూల వాతావరణం

- సాగు చేసే రైతులకు ప్రత్యేక ప్రోత్సాహం




**ఖమ్మం,ఆగస్ట్29:** రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో జిల్లాలో రైతులను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నారు. పంట పెట్టుబడులను తగ్గించే ప్రయత్నంలో భాగంగా అనేక జిల్లాల్లో ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందచేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగిస్తోంది. ప్రత్యేకించి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పదేపదే ఇదే విషయం చెప్పి వారిని ఆయిల్ పామ్ సాగువైపు మళ్లేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసేందుకు ముందు కొచ్చారు. దీనికి సంబంధించి హార్టికల్చర్ శాఖ ఒక నివేదిక రూపొందించింది. ఖమ్మం, సిద్దిపేట, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఇప్పటికే సాగు చేపట్టారు. వాతారణంతో పాటు,నీటి లభ్యత కూడా ఎక్కువగా ఉందని అధికారులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం,వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనుకూలంగా ఉంది. నూనె గింజల ఉత్పత్తికి ఉష్ణోగ్రతలు,సాగుకు అనుగుణంగా దిగుబడి ఇచ్చే నేలలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఫలితంగా రైతాంగం ఆయిల్ పాం సాగుకు ఆసక్తి చూపుతు న్నారు. ఎకరా వరి సాగయ్యే నీటితో మూడెకరాల పామాయిల్ పంట సాగవుతుందని, అంతర పంటలతో అధిక లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఆయిల్ పాం సాగుపై మొదటి నుంచీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురిసి నీరు సమృద్ధిగా ఉంటే వరి పండిస్తున్నారు. ఆయిల్ పాం ప్రత్నామ్నాయ పంట కానుంది. రాబోయే రెండేండ్లలో తెలంగాణ వ్యాప్తంగా 42,250 ఎకరాల్లో సాగుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. ఇప్పటికే 2,500 ఎకరాల్లో తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మొత్తం 246 మండలాలు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ సాగు వల్ల రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అందుకే దీనివైపు రైతులు మొగ్గు చూపేలా చేస్తోంది. ఖమ్మం, నిజామబాద్ లాంటి జిల్లాలు ప్రయోగాలకు ప్రసిద్ధం. ఇప్పటికైతే ఇక్కడ అడుగు పడలేదు. అయితే ఏదైనా పంటప్రయోగం జరగగాలంటే ఇక్కడి రైతులు ముందుకు వస్తారు. వ్యవసాయశాఖ ఈ మేరకు ఆయా జిల్లాల్లో అనుకూలంగా ఉన్న పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సబ్సిడీ కూడా అందుతున్న కారణంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్కదశ నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాలుగా సాయం చేయనుంది. రైతులకు మొక్కను రూ.25లకే అందిస్తారు. మొక్కలను కూడా ఉపాధిహామీ పథకం కింద అధికారులు నాటించనున్నారు.

శనివారం,
ఆగస్టు 30, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# విజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ..




**కరీంనగర్** : కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోనివిజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజ్ఞాన రాజా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు కన్నుల పండుగగా నిర్వహించడానికి తగిన కార్యచరణతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమస్త భక్తులకు కనువిందు చేసే విధంగా వినాయక మంటప నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని , అలాగే నవరాత్రి సందర్భంగా వివిధ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకునే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. శుక్రవారం కుంకుమ పూజ , శనివారం రోజున మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం , సోమవారం రోజున హోమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.భక్తులందరూ ఇట్టి కార్యక్రమం లో పాల్గొని శ్రీ వినాయకుని ఆశీస్సులు పొందగలరని నిర్వాహకులు కోరారు.

# చిరంజీవి నీ కలిసిన వీర అభిమాని రాజేశ్వరి



**ఆదోని :** కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన జనసేన వీర మహిళ రాజేశ్వరి మెగాస్టార్ చిరంజీవి అంటే ఆమెకు అమితమైన అభిమానం. ఆయనపై ఉన్న అభిమానంతో వందల కిలోమీటర్ల సైకిల్‌పై పట్టువదలని పోరాటంలా ప్రయాణించి, చివరికి తన ఆరాధ్య దైవాన్ని కలుసుకున్నారు. చిరంజీవిని చూడగానే ఆమె కళ్ళలో ఆనందంతో పాటు కన్నీళ్లు కూడా ఉబికి వచ్చాయి. జీవితంలో ఇంతకన్నా గొప్ప ఆనందం ఇంకేముంటుందని ఆమె భావించారు. తన పట్టుదలకు ప్రతిఫలంగా చిరంజీవికి రాఖీ కట్టి, తన కలను నిజం చేసుకున్నారు. ఆ క్షణంలో ఆమె "అన్నా" అని పిలవగానే, చిరంజీవి కూడా ఆత్మీయంగా ఆమెను సొంత చెల్లిలా భావించి తనకు చీర బహుమతిగా ఇచ్చి తన పిల్లల చదువుల కోసం అయ్యే ఖర్చు తానే భరిస్తానని మాట ఇచ్చాడు . ఆ అభిమాన్ రాలు జీవితంలో ఇది ఒక మరచిపోలేని మధురానుభూతిగా నిలిచిపోయింది

# తంబళ్లపల్లె నియోజకవర్గ సమస్యలు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో చర్చించిన తంబళ్లపల్లి జనసేన పార్టీ నాయకులు



**మదనపల్లి :** జనసేన పార్టీ వైజాగ్ లోని బే వ్యూ హోటల్ లో నిర్వహిస్తున్న సేనతో సేనాని మూడు రోజుల ప్లేనరీ సమావేశంలో మొదటి రోజు జరిగిన రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం అనంతరం జనసేన అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ని కలవడం జరిగింది. ఈ మీటింగ్ లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు మరియు ఉపముఖ్యమంత్రి పార్టీ నాయకులకి తగు సూచనలు ఇవ్వడం జరిగింది రానున్న రోజులలో పార్టీ తీసుకోబోయే నిర్ణయాలని వివరించి జనసేన నాయకులూ, కార్యకర్తలు చేయవల్సిన కార్యాచరణ పైన దిశా నిర్దేశం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొని తంబళ్లపల్లె అభివృద్ధి గురించి చర్చించిన తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్

# తమ్మిలేరు జలశయం నుంచి 1000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల



**ఏలూరు జిల్లా**
:తమ్మిలేరు జలాశయం నుంచి 1000 క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేయనున్న ఇరిగేషన్ అధికారులు.ప్రస్తుతం ఇన్ఫ్లో 5000 క్యూసెక్కు లుగా ఉంది. ప్రాజెక్ట్ నీటిమట్టం 348 అడుగుల చేరుకోవడం తో నీటిని దిగువకు విడుదల చేసిన దృశ్యం.

# ధర్మాజీగూడెం శ్రీవిద్య హై స్కూలు లో తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు



**ఏలూరు జిల్లా :**
శ్రీవిద్య హై స్కూల్ శుక్రవారం ధర్మాజీగూడెంలో తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరిం చుకొని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు మాత వేషధారణలో మరియు గిడుగు వెంకట రామమూర్తి వేషధారణలో అలరించారు. తెలుగు భాషకు గిడుగు వెంకట రామమూర్తి గారు చేసిన సేవలను గుర్తు చేస్తూ పలు రకాల పద్యాలు గీతాలు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రత్నాకర్ రావు కరస్పాండెంట్ సిహెచ్. సాయి సునంద తెలుగు ఉపాధ్యాయురాలు బి ఈ రాణి ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బట్టు వారి గూడెం వైఎస్ఆర్ కాలనీలో వెలుగులు చిమ్ముతున్న వీధి దీపాలు



**ఏలూరు జిల్లా :**
ఏలూరు జిల్లా చింతలపూడి మండలం బట్టువారిగూడెం తదితర ప్రాంతాల్లో మరమ్మతులు చేసిన దృశ్యం శాసనసభ్యుల రోషన్ కుమార్ వారి ఆదేశాలతో ఆయా ప్రాంతాల్లో వెలుగులు చిమ్ముతున్న వీధి దీపాలు

# చిన్న తరహా పరిశ్రమలతో దేశ ఆర్థికాభివృద్ధి

**(30 ఆగస్టు "జాతీయ చిన్న తరహా పరిశ్రమల దినోత్సవం" సందర్భంగా)**

అన్ని వర్గాల, ముఖ్యంగా పేద వర్గాల ప్రజలకు గౌరవప్రద పని కల్పించి , నిరుద్యోగ సమస్యకు కొంత పరిష్కారం చూపి, దేశ ఆర్థికాభివృద్ధికి ఊతం ఇవ్వడానికి తిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వాలు చొరవ తీసుకోవడం కొనసాగుతున్నది. పేద యువతకు వరంగా మారిన చిన్నతరహా పరిశ్రమల్లో ముఖ్యమైనవిగా క్యాండిల్ తయారీ, వ్యవసాయ సంబంధ ఉత్పత్తులు, వస్త్రాలు-రెడీ మేడ్ దుస్తువుల తయారీ, హస్తకళా ఉత్పత్తులు, బొమ్మల తయారీ, మసాలా దినుసుల తయారీ, అగర్‌బత్తీల తయారీ, పేపర్ ప్లేట్స్, పచ్చళ్ల తయారీ, నగల తయారీ, లెదర్ ఉత్పత్తులు, సౌందర్య ఉత్పత్తుల తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, గృహాల్లో వాడుకునే రసాయనాలు లాంటి ఉత్పత్తులు వస్తాయి.

**జాతీయ చిన్న తరహా పరిశ్రమల దినోత్సవం:**
భారత కేంద్ర ప్రభుత్వ చిన్న తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ 20 ఆగస్టు 2000 రోజున చిన్న తరహా పరిశ్రమలను పెద్ద మొత్తంలో నెలకొల్పడానికి, ప్రణాళికలు ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ నిర్ణయానికి గుర్తుగా ప్రతి ఏట 30 ఆగస్టు రోజున "జాతీయ చిన్న తరహా పరిశ్రమల దినోత్సవం (నేషనల్ స్మాల్-స్కేల్ ఇండస్ట్రీ డే)" పాటించడానికి నిర్ణయం తీసుకున్నారు. చిన్న తరహా పరిశ్రమల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, అవసర నైపుణ్యాలను పెంపొందించడం, ఆర్థిక చేయూతను ఇవ్వడం, మహిళాశక్తిని బలోపేతం చేయడం, ఉద్యోగ ఉపాధులను కల్పించడం, దేశ ఆర్థిక ప్రగతికి బాటలు వేయడం లాంటి అంశాలను ప్రచారం చేయడానికి ఈ దినోత్సవ వేదికలు ఉపయోగపడతాయి.

**జాతీయ చిన్న తరహా పరిశ్రమల దినోత్సవ ఉద్దేశ్యం:**
జాతీయ చిన్న తరహా పరిశ్రమల దినోత్సవాన్ని 30 ఆగస్టు 2001 నుంచి ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతోంది. దేశ సమగ్రాభివృద్ధికి చిన్న తరహా పరిశ్రమలు ఎంతగానో దోహద పడుతున్నాయి. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేస్తూ, కుటుంబాలకు శ్రేయస్సు కల్పించడంతో పాటు సమ్మిళిత అభివృద్ధి దిశగా అడుగులు వేయడం జరుగుతోంది. పేద ప్రజలను లేదా యువతను ఎంపిక చేసుకొని వారితో ఔత్సాహిక వేత్తలుగా ప్రోత్సహించడం, ఉద్యోగాల కల్పన, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వడం, సమ్మిళిత అభివృద్ధికి దోహదపడడం, ఔత్సాహిక వ్యాపారవేత్తలను శక్తివంతం చేయడం, స్థానిక హస్తకళలను ప్రోత్సహించడం, భారత సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడం లాంటి లక్ష్యాలతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి ఖ్యాతి గడించిన వ్యాపారవేత్తలను గుర్తించడం, లోపాలను లేదా అవరోధాలను గుర్తించడం, చిన్న పరిశ్రమల శక్తిని వివరించడం లాంటి అంశాలను కూడా ఈ వేదికను ఉపయోగించు కుంటారు.జాతీయ చిన్న తరహా పరిశ్రమల దినం వేదికగా నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించి, ఆర్థిక సహాయం అందించి, అవసర నైపుణ్యాలను నేర్పించి, పట్టణ గ్రామీణ ప్రగతిని పరుగులు పెట్టించడం విధిగా జరగాలి. చిన్న పరిశ్రమ లతో పెద్ద మార్పులను తీసుకురావాలి. ఊరూ, వాడ, పల్లె, పట్నాలు చిన్న తరహా పరిశ్రమలతో కళకళలాడాలని కోరుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి .

# కేంద్ర నిధులతోనే గ్రామ పంచాయతీ ల అభివృద్ధి....

**తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.**



**కరీంనగర్** : కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మహాత్మా నగర్ లోని ఒక ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ లకు నిధులు కేటాయిం చలడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ లల్లో నిధులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, గ్రామాల్లో రోడ్ల నిర్మాణంతో పాటుగా ఇండ్ల నిర్మాణం లో కూడా నిధులు కేటాయించేది ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వమే నని తెలిపారు.తిమ్మాపూర్ మండలం లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.అధికార వ్యవస్థ నిర్వీర్యం అయిందని అన్నారు.రైతులకు యూరియా అందించడం లో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు.ప్రొద్దంతా వరుసలో నిలబ డ్డాగానీ ఒక్కరికి రెండు కంటే యూరియా అందివ్వలేనందుకు కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలని ఆరోపించారు.పాఠశాల ల్లో సంఖ్య ను పెంచే ఉద్దేశ్యతో మండలంలోని 11 జడ్పి పాఠశాలల్లో ఎస్సీస్సి చదువుతున్న 678 మంది విద్యార్థిని, విద్యార్థులకు సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కు మండల శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. సెప్టెంబర్ 3 న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగే బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి తప్పనిసరిగా ఆపేక్షితులు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల ప్రభారీ నరహరి లక్ష్మారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ ఎంపిటీసి ఎడ్ల జోగిరెడ్డి,రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,తమ్మనవేణి ఉపాధ్యక్షులు రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓదయ్య యాదవ్,పడాల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి,దుర్శెట్టి అజయ్, ప్రేంచంద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం బిల్డింగ్ ఉన్న ప్రతి ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ ఏర్పాటు చేస్తుంది చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్





**చింతలపూడి :** పట్టణంలోని లైన్స్ క్లబ్ లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా గృహ వినియోగదారులు అతి తక్కువ విద్యుత్ బిల్లు చెల్లించాల్సి వస్తుంది అని, ఇంటి పై కప్పుపై కనీసం 10 చ.మీ/100 చ.అ స్థలంలో 1 కిలో వాట్స్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయడం ద్వారా తమ విద్యుత్ అవసరాలను స్వయంగా తీర్చుకోవచ్చు అని అన్నారు.ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేసి, ప్రజలకు లబ్ది కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా సౌరశక్తి వినియోగం పెరిగి, విద్యుత్ బిల్లు తగ్గించే అవకాశాలు ఉంటాయన్నారు. సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ద్వారా అందరూ పర్యావరణ అనుకూలమైన శక్తిని ఉపయోగించి,విద్యుత్ వృథాను తగ్గించ వచ్చు అని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రజల ప్రయోజనాలు పెరుగుతాయని, ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ప్రతి పథకాన్ని అమలు చేసే విధంగా మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎలక్ట్రికల్ డిఈ పీర్ అహ్మద్ ఖన్. మొరంపూడి వెంకటేశ్వరరావు. తిరిమిల్లి. రామారావు తాళ్లూరు చంద్రశేఖర్ రెడ్డి.కూటమి నాయకులు చిట్లూరి ధర్మరాజు కోనేరు సుబ్బారావు. కుమారి. నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు మండల పట్టణ అధ్యక్షులు డ్వాక్రా సంఘాలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం



**ఏలూరు జిల్లా :** తెలుగు భాషా దినోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ అమ్మలాంటి మాతృభాష వెలుగు మసకబారుతున్న సమయంలో వెలుగు బాట చూపించేందుకు అనేక మంది కృషి చేసిన వారిలో మొదటి వారు గిడుగు వెంకట రామమూర్తి పంతులు.వారి జన్మదినమే తెలుగు భాషా దినోత్సవం. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి తెలుగు తీయ దనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు గిడుగు వెంకట రామ మూర్తి పంతులు ఎనలేని కృషి చేశారు ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తుగా గిడుగు రామమూర్తి పంతులు జయంతిని తెలుగు భాష దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందనీ అంతేకాకుండా తెలుగు భాష తల్లితో సమానం .మనం తల్లిని ఎంత గౌరవిస్తామో తెలుగు భాషను కూడా అంతే గౌరవించాలి. మాతృభాషలోనే విద్య బోధన జరగాలి అప్పుడే ఆ వ్యక్తి సంపూర్ణ విజ్ఞానవంతుడు అవుతాడని తెలియజేశారు. అదేవిధంగా కళాశాల సీనియర్ అధ్యాపకులు మరియు వృక్షశాస్త్ర శాఖాధిపతి వి.మదన్ మోహన్ మాట్లాడుతూ జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన అమ్మను మర్చిపోకూడదు అలాగే అమ్మ భాషను మర్చిపోకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల శాఖధిపతి శ్రీ బి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ అమ్మ ప్రేమ స్వచ్ఛమైనది అమృతం కన్నా తీయనైనది .అందమైనది మన తెలుగు భాష కావున తెలుగుభాషను మరువరాదని తెలియ జేశారు. తెలుగు శాఖ అధిపతి డాక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ మాతృభాష అభిమానం అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలి ప్రతి తల్లిదండ్రులు వారి మాతృభాషను ప్రోత్సహించినప్పుడే మాతృభాషను పరిరక్షించుకున్న వారం అవుతామని,ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా అభిమానం పొందిన తెలుగు భాషను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్థిక శాఖ విభాగాధిపతి శ్రీ శంకర పోలయ్య , రసాయన శాస్త్రశాస్త్ర అధ్యాపకులు శ్రీ ఎ వెంకటేశ్వరరావు గారు, విన్నీ తేజ కామర్స్ అధ్యాపకులు పి రాజబాబు గారు ,శాంతి బాబు ఫిజికల్ డైరెక్టర్ ఎండి అంజాద్ ఆలీ పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు శ్రీ హరి ప్రసాద్ కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు సురేష్. లైబ్రరియన్ సుందర్. మరియు ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పవిత్ర జలాల్లో లీనమైన గణనాథులు

**తూర్పింటి గాలి మిషన్ నాగేంద్ర**





**ఇల్లూరు :** గార్లదిన్నె మండల ఇల్లూరు గ్రామంలో గణేష్ నిమజ్జనం వేడుక సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమై గ్రామం అంత ప్రధాన రహదారి వెంబడి భక్తుల కోలాటాల నడుమ గణపతి బప్పా మోరియా అనే నినాదాలతో మార్మోగిన వీధులు డప్పులు మోతతో ఆనందాల మధ్య గణనాథులు గంగమ్మ ఒడికి తరలి వెళ్లాయి.దారి పొడవునా భక్తులు నృత్యం చేస్తూ పూలతో స్వామి వారికి వారికి వీడ్కోలు పలికారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా,స్వామివారు ఊరేగింపులో ఎక్కడ గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా నిమజ్జనం వేడుక జరగడానికి పోలీసు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామ ప్రజలు,పర్యావరణ కానీ కలవకుండా మట్టి విగ్రహాలను పెట్టి సాంప్రదాయత రంగుల్ని వాడి పకృతికి హాని చెయ్యకుండా భక్తిశ్రద్ధలతో గ్రామమంతా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేసి గణనాథుని ఆశీస్సులు పొంది గ్రామమంతా పండుగ వాతావరణం తలపిస్తోంది,ప్రజలందరూ వినాయకుని చవితి జరుపుకుంటారు

# కరీంనగర్ మున్సిపల్ పరిధిలో నాన్ రెసిడెన్స్ ఓట్లను తొలగించాలి

**ఇతర రాష్ట్రాల వాళ్లు రెండు మూడు చోట్ల ఓట్లు కలిగి ఉన్నారు**
**బోగస్ ఓట్ల ఏరివేతకు ఎన్నికల కమిషన్ పకడ్బందీ చర్యలు చేపట్టాలి**
**ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**కరీంనగర్, ఆగస్టు 29:-**ఎన్నికల కమిషన్ రూపొందించిన ఎన్నికల జాబితాలో జనాలు తక్కువగా, ఓటర్లు ఎక్కువగా ఉన్నారని ఇది ఎవరిలోపమని ఓటరు జాబితాలో ఉన్న లోపాలను గుర్తించి తక్షణమే సరిదిద్దాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితాపై, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల సమీక్ష సమావేశానికి ఎంఐఎం పార్టీ పక్షాన గులాం అహ్మద్, బర్కత్ అలీ కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వచ్చిన వారి ఓట్లను గుర్తించి, దేశంలో ఒకే చోట ఒక ఎన్నికకు ఒకేసారి ఓటు వేసేలా అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల కమిషన్ కు తద్వారా బోగస్ ఓట్ల ఏరివేత సాధ్యమవుతుందన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారు అసెంబ్లీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలో ఓటు వేస్తూ.. వారి సొంత రాష్ట్రాల్లో అసెం బ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పుడు అక్కడ సైతం ఓట్లు వేస్తున్నారని, ఇలాంటి డబుల్ ఓటింగ్ విధానం జరగకుండా నిరోధించాలన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల జాబితాలో సుమారు 40వేల ఓట్లు గ్రామపంచాయతీల్లో నివసిస్తున్న వారి ఓట్లు, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారి ఓట్లు కలిగి ఉన్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కరీంనగర్ మున్సిపల్ పరిధిలోని డివిజన్లో ఎంతమంది ఉన్నారు ఎన్ని ఓట్లు ఎక్కువగా ఉన్నాయి వాటిని జల్లెడ పట్టి బిఎల్వోలు గుర్తించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. గ్రామ, డివిజన్ స్థాయి స్థానికులతో విచారణ జరిపి లేదా వివిధ పార్టీల నాయకులు లేదా కుల సంఘాల ప్రతినిధుల సహాయంతో వివరాలు తెలుసుకొని చనిపోయిన వారి ఓట్లను తొలగించాలన్నారు. బ్రతికి ఉన్న వారి ఓట్లు గల్లంత కాకుండా ఎన్నికల కమిషన్ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అర్హత కలిగిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని చెప్పారు ఒక డివిజన్ పరిధిలోని ఒక ఇంటిలో వారి ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రంలో పరిధిలో ఉండేట్లు జాగ్రత్తలు తీసుకోవాలని, రెండు కేంద్రాల్లో ఓట్లు ఉండడంతో ఓటు వేసే బాధ్యత తగ్గి పోలింగ్ శాతం తగ్గడానికి కూడా కారణమవుతుందన్నారు.

# పవర్లూమ్స్ అభివృద్ధికి ప్రజల మనవి

**చేనేతకు వెలుగులు విరజిమ్మాలి**
**కుటీర పరిశ్రమల కష్టసుఖాలు**
**సిరిసిల్లలో నూతన ఆశలు**



సిరిసిల్ల మట్టిలో పవర్లూమ్స్ పరిశ్రమ ఒక చరిత్ర. ఎన్నో దశాబ్దాలుగా వేలాది కుటుంబాలకు ఇది ఆహారాధారంగా నిలుస్తోంది. పత్తి, పాలిస్టర్ దారాలను అల్లుతూ చీరలు, వస్త్రాలు తయారు చేసే ఈ యూనిట్లు చిన్నచిన్న కార్మిక కుటుంబాలకు ప్రాణాధారం. అయినా కూడా కొన్నేళ్లుగా విద్యుత్ సమస్యలు, కేటగిరీ మార్పులు, బ్యాక్ బిల్లుల భారం కారణంగా పవర్లూమ్స్ యజమానులు కష్టాల్లో కూరుకుపోయారు. ఈ క్రమంలో ఇటీవల సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం వారు తమ బాధలను ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ పరిశ్రమలలో ఎక్కువగా చిన్న చిన్న SSI (ఎస్సెఎస్సై - సూక్ష్మ చిన్న పరిశ్రమలు) యూనిట్లు నడుస్తున్నాయి. వీటి ద్వారా బతుకమ్మ చీరలు, ప్రభుత్వ ఆర్డర్లలో ఇచ్చిన వస్త్రాలను తయారు చేసి సరఫరా చేయడం జరిగింది. కానీ కొన్నాళ్లుగా కేటగిరీల మార్పులు, కోర్టు తీర్పులు కారణంగా ఈ యూనిట్లకు Category-IV (కేటగిరీ-ఫోర్) లో ఇచ్చే రాయితీలు Category-III (కేటగిరీ-త్రీ) కి మార్చబడినందువల్ల ఆరు సంవత్సరాల బిల్లులను ఒకేసారి చెల్లించమని డిమాండ్ చేయడం ప్రారంభమైంది. అంతేకాదు, ఆ బిల్లులకు పదెనిమిది శాతం వడ్డీతో సర్‌చార్జీలు (అదనపు చార్జీలు) కూడా వేసారు. ఫలితంగా పవర్లూమ్ యజమానులు కొత్త బిల్లులు చెల్లించడమే కాదు, పాత బిల్లుల భారంతో ఊపిరాడని పరిస్థితిలో పడిపోయారు. దీని ప్రభావం నేరుగా పదివేల మంది కార్మికుల ఉపాధిపై పడింది. ప్రస్తుతం సుమారు ముప్పై ఐదు వేల పవర్లూమ్స్, వాటి అనుబంధ పరిశ్రమలు సైజింగ్, చిన్న డైయింగ్ యూనిట్లు, వార్పిన్, డబ్లింగ్, ట్విస్టింగ్ (దారాన్ని మడతపెట్టడం), వైండింగ్ (దారాన్ని చుట్టడం) వంటి యూనిట్లు రాష్ట్రంలో నడుస్తున్నాయి. వీటిలో నేరుగా ముప్పై వేల మంది కార్మికులు పనిచేస్తుంటే, పరోక్షంగా మరో ముప్పై వేల మంది జీవనోపాధి పొందుతున్నారు. ఈ కష్టకాలంలో ప్రభుత్వం 25 హార్స్ పవర్ (హెచ్.పి. - గుఱ్ఱాల శక్తి) వరకు యూనిట్లను Category-IVలో పెట్టి యాభై శాతం సబ్సిడీ ప్రకటించడం ఒక గొప్ప ఉపశమనం. దీనికి పరిశ్రమ యజమానులు కృతజ్ఞతలు తెలిపారు. అయినా కూడా బ్యాక్ బిల్లుల సమస్యను పరిష్కరించకపోతే పరిశ్రమ పూర్తిగా దెబ్బతింటుందని వారు మనవి చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారమైతే సిరిసిల్లలో పవర్లూమ్స్ రంగం రెట్టింపు స్థాయికి పెరిగే అవకాశం ఉంది. కార్మికులకు మరింత ఉపాధి లభిస్తుంది. అలాగే ఈ పరిశ్రమల కోసం ఏర్పాటు చేసిన యారన్ బ్యాంక్ (దారపు నిల్వ గిడ్డంగి) కూడా మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది. దారాన్ని కొనుగోలు చేసే యజమానులకు పది శాతం సబ్సిడీ ఇస్తే, ఉత్పత్తి ఖర్చులు తగ్గి పోటీగా నిలవగలుగుతారు. సిరిసిల్లలో పవర్లూమ్స్ తయారు చేసే వస్త్రాలకు ప్రత్యేకంగా అమ్మకాల కేంద్రం ఏర్పాటుచేస్తే మార్కెట్ సమస్యలు పరిష్కరమవుతాయి. అలాగే వర్కర్ టు ఓనర్ పథకం త్వరగా అమలులోకి వస్తే, ప్రస్తుతం కూలీగా పనిచేసే కార్మికులు యజమానులుగా ఎదిగి తమ కుటుంబాలను స్థిరపరచుకోగలుగుతారు. మరోవైపు డైయింగ్, సైజింగ్ యూనిట్లకు ప్రత్యేక స్థలాలు కేటాయిస్తే కాలుష్య సమస్య కూడా తగ్గుతుంది. ఈ మొత్తం విషయాలను గమనించినప్పుడు పవర్లూమ్స్ పరిశ్రమ ప్రస్తుత పరిస్థితి ఒక మలుపు వద్ద నిలిచినట్టుగా కనిపిస్తుంది. ఒకవైపు కష్టాలు, మరోవైపు కొత్త అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇప్పటికే కొన్ని సానుకూల నిర్ణయాలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపినా, మిగతా సమస్యలు పరిష్కారమైతే సిరిసిల్ల పవర్లూమ్స్ పరిశ్రమకు ఒక స్వర్ణయుగం తిరిగి రావడం ఖాయం. సాధారణ కార్మికుల జీవితాలను కాపాడి, చేనేతకు కొత్త ఊపిరి పోసి, సిరిసిల్ల మట్టిలో మళ్లీ కొత్త వెలుగులు విరజిమ్మాలని అందరి ఆకాంక్ష.

డా. చిటికెన కిరణ్ కుమార్

# పరిటాల రవీంద్రకు మరణం లేదు.. ఆయన ప్రతి గుండెలో బ్రతికే ఉన్నారు

**పరిటాల రవికి దేవుడు ఇచ్చిన తండ్రి ఎన్టీఆర్..**
**పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**
**రామగిరిలో పరిటాల రవీంద్ర, ఎన్టీఆర్ క్యాంస్య విగ్రహాల ఆవిష్కరణ**
**వేలాదిగా తరలివచ్చిన అభిమానులు.. భారీ స్థాయిలో వెయ్యి మందికి పైగా రక్తదానం**
**పరిటాల రవి ఆశయాల్ని శ్రీరామ్, సిద్దార్థ ముందుకు తీసుకెళ్తున్నారు.. సునీత**
**మమ్మల్ని నడిపిస్తున్న అభిమానుల రుణం తీర్చుకోలేనిది.. శ్రీరామ్**







**రాప్తాడు :**పరిటాల రవీంద్రకు మరణం లేదని.. ఆయన ప్రతి అభిమాని గుండె చప్పుడులో బ్రతికే ఉన్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్,మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ పండుగ వాతావరణలో జరిగింది. రాప్తాడు నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది అభిమానుల మధ్య ఈ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురం, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రుల సహకారంతో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి వెయ్యి యూనిట్లకు పైగా రక్తదానం చేశారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ.. అభినందించారు. అలాగే బెంగళూరుకు చెందిన ఎం.ఎస్.రామయ్య ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు తొమ్మిది వందల ఎనభై మందికి ఇక్కడ వివిధ రకాల పరీక్షలు నిర్వహించి.. మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కాంస్య విగ్రహాల ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ భారీగా తరలివచ్చిన అభిమాన జనసందోహం నడుమ విగ్రహాల్ని ఆవిష్కరించారు. అభిమానులు భారీ గజమాలను క్రేన్ సాయంతో ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలకు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవీంద్ర విగ్రహాన్ని మా సొంత మండల కేంద్రంలో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాకు ఆరాధ్య దైవంగా భావించే ఎన్టీఆర్ విగ్రహంతో పాటు పరిటాల రవి విగ్రహాలు ఏర్పాటు చేయాలని చాలా రోజులుగా కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారన్నారు. వారి అభీష్టం మేరకే ఈ విగ్రహాలను ఆవిష్కరించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావడమే కాకుండా రక్తదానం చేయడం చూస్తుంటే.. పరిటాల రవి జనం గుండెల్లో ఎంతగా గూడు కట్టుకున్నారో తెలుస్తోందన్నారు. రక్తదానం చేసిన ప్రతి అభిమానికి మా కుటుంబం తరుఫున కృతజ్ఞతలు చెబుతున్నట్టు చెప్పారు. శనివారం రోజు పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహావిష్కరణ జరుగుతోందని. ఈ కార్యక్రమం కోసం ముందు కొచ్చిన మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పెనుకొండ అంటే పరిటాల రవికి ఎంతో ఇష్టమైన ప్రాంతమని.. ఆయన ఆ రోజుల్లో ఇక్కడ పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు ఎవరూ మర్చిపోలేరన్నారు. అరాచకం రాజ్యమేలుతున్న సమయంలో పరిటాల రవి ఇక్కడ ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. పరిటాల రవి ఆశయాలు ఎంతో గొప్పవని.. కానీ అలాంటి వ్యక్తి గురించి కొందరు విమర్శలు చేయడం వారి కుసంస్కారానికి నిదర్శనమన్నారు. ఎంతో మంది అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. పేదింట పెళ్లిళ్లు చేసి పెద్ద దిక్కుగా నిలబడ్డారన్నారు. వేల మందితో రక్తదానం చేయించి ప్రాణాలు కాపాడారన్నారు. పరిటాల రవి ఆశయాలను ఆయన కుమారులు పరిటాల శ్రీరామ్, సిద్ధార్థలు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవిని అభిమానించే వారు ఎక్కడ ఉన్నా జయంతి వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. ఆయన కొడుకుగా పుట్టడం ఎంతో గర్వంగా ఉందని.. కానీ తండ్రి ప్రేమ నాకు చిన్న వయసులోనే దూరమైందన్నారు. కానీ ఆ ప్రేమను వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు మాకుటుంబానికి అందించారన్నారు. మమ్మల్ని ముందుండి నేటికీ నడిపిస్తున్నారని.. వారికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. పరిటాల రవి ఆరోజు పిలుపునిచ్చిన రక్తదాన యజ్ఞం నేటికీ ఇలా నిర్విఘ్నంగా సాగుతోందన్నారు. ఆయన ఇచ్చిన పిలుపుతో అభిమానులు ప్రతి జయంతి, వర్ధంతికి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇది ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతోందన్నారు. నేను చిన్న వయసులోనే తండ్రికి దూరమయ్యానని.. అలాగే పరిటాల రవి కూడా తండ్రికి దూరమయ్యారన్నారు. ఆ తర్వాత ఆయనకు కొండపల్లి సీతారామయ్య, ఎన్టీఆర్ లు తండ్రి స్థానంలో ముందుండి నడిపించారన్నారు. తాను తన తాత పరిటాల శ్రీరాములును చూడలేదని.. కానీ తాతగా భావించి ఎన్టీఆర్ ను పరిటాల రవీంద్ర ద్వారా చూశానన్నారు. పరిటాల రవి ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని, కరవు లేకుండా వలసలు లేకుండా చూడాలని తపించారన్నారు. అది పరిటాల సునీత సాధించారని కానీ అది చూసి సంతోషించేందుకు పరిటాల రవీంద్ర లేకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. తమ కట్టె కాలే వరకు తెలుగుదేశం పార్టీలో సైనికుల్లా పని చేస్తామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆశయాల కోసం నిలబడుతామని శ్రీరామ్ తెలిపారు. పెనుకొండ అంటే పరిటాల రవి.. పరిటాల రవి అంటే పెనుకొండ అనే ముద్ర ఉందని.. అలాంటి ప్రాంతంలో రవి విగ్రహం పెడుతుండటం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు మంత్రి సవితకు తమ కుటుంబంతో పాటు పరిటాల రవి అభిమానుల తరుఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పరిటాల రవి విగ్రహాల స్థాపన ద్వారా ఆయన ఈ ప్రాంతంలో చేసిన పోరాటాలు, పేదల పక్షాన నిలబడిన తీరు.. భావితరాలకు తెలియాలనే ఈ కార్యక్రమాలు చేస్తున్నట్టు శ్రీరామ్ తెలిపారు...

# పరిటాల రవీంద్రకు మరణం లేదు.. ఆయన ప్రతి గుండెలో బ్రతికే ఉన్నారు పరిటాల సునీత శ్రీరామ్





**అనంతపురం :**పరిటాల రవికి దేవుడు ఇచ్చిన తండ్రి ఎన్టీఆర్..పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ రామగిరిలో పరిటాల రవీంద్ర, ఎన్టీఆర్ క్యాంస్య విగ్రహాల ఆవిష్కరణ వేలాదిగాతరలివచ్చినఅభిమానులు. భారీ స్థాయిలో వెయ్యి మందికి పైగా రక్తదానంపరిటాల రవి ఆశయాల్ని శ్రీరామ్, సిద్దార్థ ముందుకు తీసుకెళ్తున్నారు. సునీత మమ్మల్ని నడిపిస్తున్న అభిమానుల రుణం తీర్చుకోలేనిదని శ్రీరామ్అన్నారు పరిటాల రవీంద్రకు మరణం లేదని.. ఆయన ప్రతి అభిమాని గుండె చప్పుడులో బ్రతికే ఉన్నారని. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ పండుగ వాతావరణలో జరిగింది. రాప్తాడు నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది అభిమానుల మధ్య ఈ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురం, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రుల సహకారంతో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత,పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి వెయ్యి యూనిట్లకు పైగా రక్తదానం చేశారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ. అభినందించారు. అలాగే బెంగళూరుకు చెందిన ఎం.ఎస్.రామయ్య ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు తొమ్మిది వందల ఎనభై మందికి ఇక్కడ వివిధ రకాల పరీక్షలు నిర్వహించి. మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కాంస్య విగ్రహాల ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ భారీగా తరలివచ్చిన అభిమాన జనసందోహం నడుమ విగ్రహాల్ని ఆవిష్కరించారు. అభిమానులు భారీ గజమాలను క్రేన్ సాయంతో ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలకు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవీంద్ర విగ్రహాన్ని మా సొంత మండల కేంద్రంలో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాకు ఆరాధ్య దైవంగా భావించే ఎన్టీఆర్ విగ్రహంతో పాటు పరిటాల రవి విగ్రహాలు ఏర్పాటు చేయాలని చాలా రోజులుగా కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారన్నారు. వారి అభీష్టం మేరకే ఈ విగ్రహాలను ఆవిష్కరించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావడమే కాకుండా రక్తదానం చేయడం చూస్తుంటే.. పరిటాల రవి జనం గుండెల్లో ఎంతగా గూడు కట్టుకున్నారో తెలుస్తోందన్నారు. రక్తదానం చేసిన ప్రతి అభిమానికి మా కుటుంబం తరుఫున కృతజ్ఞతలు చెబుతున్నట్టు చెప్పారు. శనివారం రోజు పెనుకొండ లో పరిటాల రవి కాంస్య విగ్రహావిష్కరణ జరుగుతోందని. ఈ కార్యక్రమం కోసం ముందుకొచ్చిన మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పెనుకొండ అంటే పరిటాల రవికి ఎంతో ఇష్టమైన ప్రాంతమని. ఆయన ఆ రోజుల్లో ఇక్కడ పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు ఎవరూ మర్చిపోలేరన్నారు. అరాచకం రాజ్యమేలుతున్న సమయంలో పరిటాల రవి ఇక్కడ ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. పరిటాల రవి ఆశయాలు ఎంతో గొప్పవని.. కానీ అలాంటి వ్యక్తి గురించి కొందరు విమర్శలు చేయడం వారి కుసంస్కారానికి నిదర్శనమన్నారు. ఎంతో మంది అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. పేదింట పెళ్లిళ్లు చేసి పెద్ద దిక్కుగా నిలబడ్డారన్నారు. వేల మందితో రక్తదానం చేయించి ప్రాణాలు కాపాడారన్నారు. పరిటాల రవి ఆశయాలను ఆయన కుమారులు పరిటాల శ్రీరామ్, సిద్ధార్థలు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవిని అభిమానించే వారు ఎక్కడ ఉన్నా జయంతివేడుకలుజరుపుకుంటున్నారన్నారు. ఆయన కొడుకుగా పుట్టడం ఎంతో గర్వంగా ఉందని కానీ తండ్రి ప్రేమ నాకు చిన్న వయసులోనే దూరమైందన్నారు. కానీ ఆ ప్రేమను వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు మాకుటుంబానికి అందించారన్నారు. మమ్మల్ని ముందుండి నేటికీ నడిపిస్తున్నారని. వారికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. పరిటాల రవి ఆరోజు పిలుపునిచ్చిన రక్తదాన యజ్ఞం నేటికీ ఇలా నిర్విఘ్నంగా సాగుతోందన్నారు. ఆయన ఇచ్చిన పిలుపుతో అభిమానులు ప్రతి జయంతి, వర్ధంతికి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇది ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతోందన్నారు. నేను చిన్న వయసులోనే తండ్రికి దూరమయ్యానని. అలాగే పరిటాల రవికూడా తండ్రికి దూరమయ్యారన్నారు ఆ తర్వాత ఆయనకు కొండపల్లి సీతారామయ్య, ఎన్టీఆర్ లు తండ్రి స్థానంలో ముందుండి నడిపించారన్నారు. తాను తన తాత పరిటాల శ్రీరాములును చూడలేదని కానీ తాతగా భావించి ఎన్టీఆర్ ను పరిటాల రవీంద్ర ద్వారా చూశానన్నారు. పరిటాల రవి ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని, కరవు లేకుండా వలసలు లేకుండా చూడాలని తపించారన్నారు. అది పరిటాల సునీత సాధించారని కానీ అది చూసి సంతోషించేందుకు పరిటాల రవీంద్ర లేకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. తమ కట్టె కాలే వరకు తెలుగుదేశం పార్టీలో సైనికుల్లా పని చేస్తామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆశయాల కోసం నిలబడుతామని శ్రీరామ్ తెలిపారు. పెనుకొండ అంటే పరిటాల రవి.. పరిటాల రవి అంటే పెనుకొండ అనే ముద్ర ఉందని.. అలాంటి ప్రాంతంలో రవి విగ్రహం పెడుతుండటం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు మంత్రి సవితకు తమ కుటుంబంతో పాటు పరిటాల రవి అభిమానుల తరుఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పరిటాల రవి విగ్రహాల స్థాపన ద్వారా ఆయన ఈ ప్రాంతంలో చేసిన పోరాటాలు, పేదల పక్షాన నిలబడిన తీరు.. భావితరాలకు తెలియాలనే ఈ కార్యక్రమాలు చేస్తున్నట్టు శ్రీరామ్ తెలిపారు.

# రేషన్ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు ఏటువంటి లోపాలు లేకుండా చూడాలి

**పౌర సరఫరాల గొడం పాయింట్ ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు.:-**





**ఆదోని :** ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్ శుక్రవారం ఆదోని పట్టణం లోని పౌర సరఫరాల గొడం పాయింట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గొదంలో ఉన్న రేషన్ నిల్వలు, రికార్డుల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...రేషన్ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేసే ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా, పూర్తిస్థాయి పారదర్శకతతో వ్యవహరించాలని సంబంధిత రెవెన్యూ అధికారులు కృషి చేయాలి. లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా, సమయానికి రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఉప తహశీల్దారు రవీంద్ర రెడ్డి, పౌరసరఫరాల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయకనిమజ్జనం వేడుక ప్రశాంతంగా జరుపుకోండి- నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్



**నాగర్ కర్నూల్:**నాగర్ కర్నూల్ డీఎస్పీ కార్యాలయంలో నేడు మీడియా సమావేశంలో డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. నాగర్ కర్నూల్ లో వినాయక నిమజ్జనం రోజు న అందరూ పోలీస్ శాఖ వారి నియమ నిబంధ నలను పాటించాలని కోరారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు గొడవలు జరగకుండా జరుపుకోవాలని సూచించారు. ముసలివారికి మరియు హృద్రోగులకు చిన్న పిల్లలకు హాని కలిగించే డీజే లకు అనుమతులు లేవని తెలిపారు. వినాయక మండపాల వద్ద పోలీసు లు బందోబస్తు ఏర్పాటు చేశమని అదేవిధంగా మండపాల వద్ద నిర్వాహకులు కరెంటు స్తంభాలు వైర్లు ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, కాబట్టి ప్రతి ఒక్కరూ శాంతి యుతంగా క్రమశిక్షణతో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని అదేవిధంగా పోలీసు వారికి సహకరించాలని డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ కోరారు.

## నిత్యం పూజలు అందుకుంటున్న గణనాథుడు



**సూర్యపేట :** సూర్యపేట పట్టణం బాలాజీ నగర్ సబ్-రిజిస్ట్రర్ కార్యాలయం సమీపాన ప్రతిష్టాపన చేసిన గణనాధునికి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు, స్థానికులు దస్తావేజు రైటర్ల చేత పూజలు అందుకుంటున్న గణ నాథుడు పులిహోర చక్కెర పొంగలి రవ్వ కేసరి ప్రసాదాలతో ఘనంగా పూజ నిర్వహిస్తున్నారు, ఈ పూజా కార్యక్రమంలో దస్తావేజు రైటర్ల సంఘం గౌరవ అధ్యక్షులు వేముగంటి రవీందర్, నాగభూషణం వీర్ల పాటి వెంకన్న, కొల్లూరు సోమయ్య బోళ్ల సుధారాణి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## యువ కెరటం కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**(మేడ్చల్ డిస్టిక్)**హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి ప్లాజాలో ప్లాజా క రాజా పేరిట కొలువు దీరిన గణనాథుడిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహి స్తున్నారు. ప్లాజా క రాజా వినాయకుడికి పూజలు నిర్వ హించిన అనంతరం మండపం వద్ద యువ కెరటం న్యూ వేంకటేశ్వర మొబైల్స్ షాపు, కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దఎత్తున అన్న ప్రసాద సమారాధన నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళ్యాణి శివకృష్ణ మాట్లాడుతూ, విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే వినాయకుడికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. కొన్ని సంవత్స రాలుగా పద్మావతి ప్లాజాలో వివిధ రూపాలలో కొలువుతీరుతున్న గణనాథుడికి భక్తులతో కలిసి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో ప్లాజా కా రాజా గణేశుడి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో మరింత గొప్పగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవ, తోట భాస్కర్, శ్రీపతి, ప్రసాద్ ప్రభృతులు పాల్గొన్నారు.


## మూసాయిదా జాబితాలో అన్ని తప్పులే

### సరిచేయాలని ఎంపీడీవో గ్రామపంచాయతీ అధికారులను కోరిన దోమ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు కే రాజిరెడ్డి



**వికారాబాద్ జిల్లా ఆగస్టు 30 పరిగి :** దోమ గ్రామపంచాయతిలో వార్డ్ వైస్ డిస్ప్లే చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాల్లో అన్ని తప్పులే జరిగాయి అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి తెలిపారు శుక్రవారం అయన ఓ సమావేశంలో మాట్లాడుతూ....దోమ గ్రామ పంచాయతీ పరిధిలోని 6 వ వార్డ్ ఓటర్ లిస్ట్ ను పరిశీలించగా వార్డ్ మధ్యలో ఉన్న నివాస గృహలకు చెందిన దాదాపు 80 ఓట్లు ఇతర వార్డుల లిస్టులో రావడం జరిగింది.అలాగే 7వ వార్డు నాలుగో వార్డుల ఓటర్ లిస్టులను పరిశీలించగా ఇతర వార్డులలోని ఓటర్లను ఈ వార్డులో చేర్చి ఈ వార్డులో ఉన్న ఓటర్లను ఇతర వార్డులలో చేర్చారని అలా కాకుండా మొదట ఏ విధంగా అయితే ఉన్నాయో అదేవిధంగా ఏ వార్డులో ఉన్న వ్యక్తులను అదే వార్డుల లిస్టులో పొందుపరిచే విధంగా కృషి చేయాలని ఎంపీడీఓ గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టి కి తీసుకువెళ్లినట్లు తెలిపారు.ఓట్లు పెరిగినప్పటికీ పాత వార్డుల మాదిరిగానే అదే వార్డ్ లో ఓటు వేసుకునేలా అవకాశం కల్పించాలని రాజిరెడ్డి ఎంపీడీఓ ను కోరారు ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా కొత్త ఓటర్ల ను చేర్పించడం చనిపోయిన వారిని డిలీట్ చేయడం డబల్ ఓట్లను గుర్తించడం శాశ్వతంగా వెళ్లిన ఓటర్లను గర్తించి వారి అనుమతి తో వారి ఓట్లను తొలిగించడం వంటి పని నీ బీఎల్ఓ లతో చేయించే పర్యవేక్షణ అధికారి తప్పిదాల వల్ల దోమ గ్రామపంచాయతి ఓటర్ల జాబితా తప్పుల తడక గా మారిందని రాజిరెడ్డి పేర్కొన్నారు నివాసం ఉండే చోటా ఓటర్ ఆ వార్డులో ఓటు వేసుకునే పరిస్థితి కల్పించని దుస్థితి లో ఓటర్లు ఉన్నారనీ ఆయన తెలిపారు పక్క గ్రామపంచాయతీ లో మృతి చెందిన ఓటరు కూడా దోమ వార్డ్ లో ఓటరు గా నమోదు అయ్యారు ఓటర్లు అందరు తమ ఓటు తమ వార్డ్ లో ఉందా లేదో చూసుకోవడానికి విస్తృత ప్రచారం చేయాలనీ రాజిరెడ్డి కోరారు.

## హత్య చేసిన నిందితుల అరెస్ట్



**నాగర్ కర్నూల్ :**పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కోడేరుకు చెందిన రంగసాని హత్య ఘటనపై శుక్రవారం డీఎస్పీ శ్రీనివాసులు పత్రికా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు కోడేరు మండలం మైలారం గ్రామ వాసి రంగసాని,బల్మూరు మండలం మైలారం గ్రామ వాసి పులిందర్ గౌడ్ గుప్త నిధులు ఆశ చూపి రూ.ఐదు లక్షలు తీసుకొని మోసం చేశాడని,దీంతో పులిందర్ గౌడ్ ఆరుగురితో కలిసి రంగసానిని హత్య చేశాడని తెలిపారు.

## ఫెర్టిలైజర్, సీడ్ మరియు పెస్టిసైడ్ డీలర్లతో సమీక్ష నిర్వహించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన నియోజకవర్గ ఫెర్టిలైజర్ డీలర్లతో యూరియా సరఫరా మీద సమీక్షించడం జరిగింది.రైతులు ఎదుర్కుంటున్న యూరియా కొరత సమస్య మీద సంభందిత అధికారులతో ఆరా తీసిన ఎమ్మెల్యే .నియోజకవర్గంలో రైతులకు ఎక్కడా కూడా ఇబ్బంది రాకూడదని వ్యవసాయ శాఖ సిబ్బందిని మరియు డీలర్లను హెచ్చరించడం జరిగింది.బ్లాక్ లో యూరియా ను విక్రయించే డీలర్లను వారి డీలర్షిప్ రద్దు చేయాలని వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని సంభధిత అధికారులకు సూచించడం జరిగింది.ప్రతి ఒక్క డీలర్ కూడా వారి వారి షాప్ ల దగ్గర స్టాక్ బోర్డు లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఈపాస్ మెషిన్‌లలో ప్రతి ఒక్క రైతు వివరాలు నమోదు చేయాలని చెప్పడం జరిగింది.ఎవరైనా అక్రమంగా యూరియా ను నిల్వ చేసినట్లయితే వారిని గుర్తించి వారి మీద చట్టపరమైన కేసులు




చేయాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది .ప్రతి పీఏసీఎస్ సెంటర్ దగ్గర వ్యవసాయ శాఖ సిబ్బంది పోలీస్ శాఖ వారితో సమన్వయం చేసుకొని ప్రతి ఒక్క రైతుకు యూరియా అందేలా చేయాలని చెప్పడం జరిగింది. యూరియా తో పాటు అదనంగా గుళికలు ఇంకా వేరే మందులు తీసుకోవా లని రైతులను ఎవ్వరు కూడా ఇబ్బంది పెట్టవద్దని డీలర్లకు సూచించడం జరిగింది.రైతులకు నానో యూరియా వాడకం మీద అవగాహన పెంచాలని దానికి అనుగుణంగా సదస్సులు నిర్వహించి వారిని నానో యూరియా వాడకం దిశగా మార్చాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి మరియు డీలర్లకు కూడా సూచించడం జరిగింది. రాబోయే పదహైదు రోజులు వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా పని చేయాలని విధుల పట్ల ఎవ్వరు కూడా నిర్లక్ష్యం వహించవద్దని వారికి హెచ్చరించడం జరిగింది.ఇట్టి సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణరావు, పీఏసీఎస్ ఛైర్మన్ లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఫెర్టిలైజర్ డీలర్లు పాల్గొనడం జరిగింది.

## సూర్యపేట II టౌన్ పి ఎస్ కేసు సాయి సంతోషి జ్యూవెలరిలో బంగారం దొంగతనం కేసులో మరో నింధితుదిని అరెస్ట్ చేసిన సూర్యాపేట పోలీస్





**సూర్యాపేట 29/08/2025..:**సూర్యాపేటజిల్లా పోలీస్ కార్యాలయం సూర్యపేట II టౌన్ పి ఎస్ కేసు సాయి సంతోషి జ్యూవెలరిలో బంగారం దొంగతనం కేసులో మరో నింధితుదిని అరెస్ట్ చేసిన సూర్యాపేట పోలీస్, వెస్ట్ బెంగాల్ లో ఆధుపులోకి తీసుకున్న పోలీసులు.- దర్యాప్తులో చాకచక్యంగా పని చేస్తున్న ప్రత్యేక బృందం, వెస్ట్ బెంగాల్ లో సమాచార వనరులు ఏర్పాటు చేసుకుని దొంగలను అరెస్ట్ చేసిన బృందం.- ప్రధాన నిందితుడు A-5 జషిముద్దీన్ ను అరెస్ట్ చేసి సుమారు 25 లక్షల విలువగల 25 తులాల ఆభరణాలు, నగదు రూ.4,84,500/- స్వాదినం.ఈ కేసును జిల్లా పోలీస్ అతి ప్రతిష్టాత్మకంగా తీసుకుని దొంగలను అరెస్ట్ చేశాం, సహకారం లేని, తెలియన ప్రాంతంలో పోలీస్ టీమ్స్ కష్టపడి పని చేసినారు.జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలు కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట పట్టణంలో సాయి సంతోషి జువెలర్స్ నందు జరిగిన దొంగతనం కేసును సూర్యాపేట జిల్లా పోలీసు అతి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇప్పటివరకు నలుగురు దొంగలను అరెస్ట్ చేయడం జరిగినది అని ఎస్పి నరసింహ గారు తెలిపినారు. మొదట అరెస్ట్ చేసిన A7 నిందితురాలు యశోద నుండి 14 తులాల బంగారం, 11 వతేదిన వెస్ట్ బెంగాల్ లో అరెస్ట్ చేసిన A4 నిందితుడు మాలిక్ మొల్ల నుండి సుమారు 55 లక్షల విలువైన 554 (అరకిలో) గ్రాముల బంగారం రూ.87 వేల నగదు, ఖమ్మంలో అరెస్ట్ చేసిన అమర్ బట్ నుండి రూ.5 వేల నగదు, ఇప్పుడు 26 వ తేదిన వెస్ట్ బెంగాల్ లో అరెస్ట్ చేసిన నిందితుడు A5 జషిముద్దిన్ నుండి 25 లక్షల విలువైన 25 తులాల బంగారం రూ.4.85 లక్షల నగదు రికవరీ చేశాము. ఈ కేసును అతి ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేశాము, సాంకేతిక ఆధారాలు, వనరులను సద్వినియోగం చేసుకుని ఢిల్లీ, గోవా, జార?ండ్, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో, నేపాల్ సరిహద్దుల్లో ప్రత్యేక బలగాలు నిఘా ఉంచి ఇప్పటి వరకు ఈకేసులో ముందుకు వెళ్ళాము. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పట్టణ CI వెంకటయ్య, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ల అధ్వర్యంలో ప్రత్యేక బృందాలు మనకు సహకారం లేని, తెలియని ప్రాంతంలో కష్టపడి పని చేశారు. ఇదే దర్యాప్తు కొనసాగిస్తూ ఈ కేసులో మిగిలిన వారిని కూడా పట్టుబడి చేస్తాం అని ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపినారు.కేసు వివరాలు సూర్యాపేట పట్టణంలో జులై నెలలో 21వ తారీకు ఆదివారం రాత్రి బంగారం షాపులో బంగారం దొంగతనం జరిగింది 2.5 కేజీల బంగారం, డబ్బులు దొంగతనం జరిగినట్లు షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు నేరం సంఖ్య 266/2025 ప్రకారం దొంగతనం కేసు నమోదు చేసి ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. దీనిలో భాగంగా జులై నెల 27వ తేదిన సూర్యాపేట పట్టణంలో అనుమానాస్పదం గా ఉన్న ఖమ్మం పట్టానికి చెందిన 30 సం.రాల A7 యశోద అనే మహిళను అరెస్టు చేసి 14 తులాల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగినది. యశోద ఒప్పుకోలు ప్రకారం మొత్తం 7 గురు నిందితులు నేరంలో బాగమైనట్లు గుర్తించడం జరిగినది. A1 ప్రకాష్ అనిల్ కుమార్ తో సహా నేపాల్‌కు A6 నిందితుడైన అమర్ భట్, వెస్ట్ బెంగాల్ కు చెందిన దొంగలు ఉన్నట్లు గుర్తించి సూర్యాపేట సబ్ డివిజన్ డి ఎస్ పి ఆధ్వర్యంలో పోలీసు బృందాలు దర్యాప్తు చేయడం జరిగినది. దీనిలో భాగంగా ఉన్నతాధికారుల అనుమతుల ప్రకారం పోలీసు ప్రత్యేక బృందాలు బీహార్, జార?ండ్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో, నేపాల్ సరిహద్దుల్లో దొంగల కోసం దర్యాప్తు చేయడం, వెతకడం జరిగినది. సనాకేతిక ఆధారాలతో పోలీసు చాకచక్యమైన దర్యాప్తు నిర్వహించి ఇతర రాష్ట్రాల్లో సమాచార వనరులను ఏర్పాటు చేసుకుని ఈ కేసులో నింధితులైన A4 మాలిక్ మొల్ల ను ఈనెల 11 వ తేదీన వెస్ట్ బెంగాల్ నంధు అరెస్ట్ చేసి 554 గ్రాముల భంగారం రూ,, 87 వేల నగదు స్వాదినం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగినది, అలాగే 16 వతేదీన A6 నిందితుడు అమర్ భట్ ను ఖమ్మం పట్టణంలో అదుపులోకి తీసుకుని రూ.5 వెలు నగదు సీజ్ చేయడం జరిగినది రిమాండ్‌కు పంపడం జరిగినది. తదుపరి ఈకేసు దర్యాప్తులో భాగంగా పోలీసు బృందం మరోసారి చాకచక్యంగా దర్యాప్తు చేసిలి సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ఇరువురి ఆద్వర్యంలో పోలీసు ప్రత్యేక బృందం వెస్ట్ బెంగాల్ కు వెళ్ళి సాంకేతిక ఆధారాలు, నమ్మదగిన సమాచారంతో మరో నింధుతుడైన వెస్ట్ బెంగాల్, మల్దా జిల్లా కు చెందిన A-5 జషిముద్దీన్ వయసు 33 సంవత్సరాలు అనే వ్యక్తిని తేదీ 26-08-2025 రోజున మాల్దా జిల్లా, రత్వా పోలీస్ స్టేషన్ పరిధి, ఒకేరా చాంద్-పరా మండలం అందారు గ్రామం నంధు ఆధుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగినది. A-5 జషిముద్దీన్ నుండి రూ. 25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.4,84,500/- నగదు స్వాదినం చేసుకోవడం జరిగినది. వెస్ట్ బెంగాల్ చాచల్ కోర్టులో న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి 7 రోజుల పోలీసు కస్టడీకి అనుమతి తీసుకుని నిందితుల రాష్ట్రాల బదిలీ (ట్రాన్సిట్) నిభందనల ప్రకారం ఈరోజు సూర్యాపేట కు తీసుకుని రావడం జరిగినది. ఇతనిని విచారించగా నేపాల్ కు చెందిన A1 ప్రకాశ్ అనిల్ కుమార్, నేపాల్ కు చెందిన A2 కడక్ సింగ్ అహుల్ వాలియ, నేపాల్ కు చెందిన A3 పురన్ ప్రసాద్ జోషి, వెస్ట్ బెంగాల్, మల్దా జిల్లా కు చెందిన A4 మాలిక్ మొల్ల లతో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెక్కి చేసుకుని ఎం.జి రోడ్డు నందు గల సాయి సంతోషి జ్యూవెలరీ షాప్ వెనుకభాగంలో గ్యాస్ కట్టర్ టి బాత్ రూం గోడకు కన్నం చేసి దొంగతనానికి పాల్పడి బంగారం, నగదు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం కిరాయికి తీసుకున్న ఇంటికి వెళ్లి దొంగతనం చేసిన సొత్తును 5 భాగాలుగా పంచుకుని ఏ -7 యశోధ మహిళకు, ఏ -6 అమర్ భట్ ఖర్చుల కోసం కొంత బంగారం, డబ్బు ఇచ్చి అక్కడి నుండి వెళ్ళిపోయాము అని ఒప్పుకున్నాడు. అలాగే ఏ -6 అమర్ బట్ వాటాకు వచ్చిన బంగారము ఏ -1 ప్రకాష్ అనిల్ కుమార్ వద్ద ఉంచి, నేపాల్ నందు తీసుకునేటట్లుగా అనుకున్నారు అని తెలిపినాడు. ఏ -5 జషిముద్దీన్ ఒప్పుకోలు ప్రకారం వివరాలు నమోదు చేసి ఈరోజు కోర్టు నందు హాజరుపరిచి, రిమాండ్ కు పంపడం జరిగినది.

తదుపరి నిందితుల కోసం పోలీసు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి, త్వరలో నిందితులను పట్టుకుని సొత్తు రికవరీ చేస్తాము. ఏ -5 జషిముద్దీన్ పై గూర్గం పోలీస్ స్టేషన్ నంధు దొంగతనం కేసు ఉన్నట్లు గుర్తించాము. అట్టి కేసు నెంబర్ 189/2023 యు/ఎస్ 328, 381 ఐ పి సి ప్రకారము కేసు ఉన్నది.ఈ కేసులో బాగా పని చేసిన సూర్యపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సిసిఎస్ హరికృష్ణ, పెనపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ, పట్టణ శివ తేజ, ఐ టి కోర్ రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, శ్రీరాములు, కృష్ణ, శ్రీనివాస్, పాలకీడు సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, టెక్నికల్ టీం సుధాకర్, సుమర్, సైబర్ సెక్యూరిటీ టీం సైదులు, మహేష్, పట్టణ పోలీసు సిబ్బందిని లను రివార్డ్ తో అభినందించడం జరిగినది.

రికవరీ చేసిన బంగారం, నగదు వివరాలు

- సుమారు 25 లక్షలు విలువైన 250 గ్రాముల బంగారూ ఆభరణాలు.
- రూ,, 4,84,500/- నగదు.

నిందితుల వివరాలు:

A-1 ప్రకాష్ అనిల్ కుమార్ S/o ప్రకాష్ బందరి, వయసు :42 సం:లు, కులం: బందరి, వృత్తి: గూర్కా R/o సాకిత్ రోడ్, గణపతి, కోయంబత్తూర్, తమిళనాడు N/o దేవుర, రాయల్, నేపాల్.

A-2 కడాక్ సింగ్ అలియాస్ కడాక్ ఆహులిహాలియ R/o రాయల్, నేపాల్.

A-3 పురన్ ప్రసాద్ జోషి, R/o రాయల్ నేపాల్

A-4 మాలిక్ మొల్ల, వెస్ట్ బెంగాల్ రాష్ట్రం దక్షిన్ దినాస్ పుర్ జిల్లా, బైహొార్ విలేజ్, స్కూల్ పరహ పోస్ట్, బికనూర్ మండలం, తపన్ పోలీస్ స్టేషన్.

A-5 జషిముద్దీన్ వయస్సు 33 సం.రాలు, రత్వా పోలీస్ స్టేషన్ పరిధి, ఒకేరా చాంద్-పరా మండలం అందారు గ్రామం, మల్దా జిల్లా, వెస్ట్ బెంగాల్.


A-6 భట్ట అమర్ S/o ధర్మాజీ, వయసు:43 సం:లు, కులం: బ్రాహ్మిన్, వృత్తి: గూర్కా, R/o టీచర్స్ కాలనీ, ఖమ్మం N/o దౌల గ్రామం, చబిష్, పతిబార, బజ్జంగ్ జిల్లా, నేపాల్.

A-7 మేకల యశోద W/o శ్రీను, వయసు:30 సం:లు, కులం: ఏరుకల, వృత్తి: లేబర్ వర్క్ R/o నాయుడుపేట, ఖమ్మం.

## కవ్వంపల్లి సోదరుని దశ దిన కర్మకు రాజకీయ,అధికారవర్గాల హాజరు

**శంకరపట్నం / ఆగస్టు/29:**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రెండో సోదరుడు రాజేశం దశ దిన కర్మకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు, జిల్లాస్థాయి అధికారులు,పోలీసు అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.అలుగునూరులోని శ్రీలక్ష్మి నరసింహ గార్డెన్లో ఏర్పాటు చేసిన పెద్ద కర్మ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మాజీ ఎమ్మెల్యేలు మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఎమ్మెల్సీ ధర్పల్లి రాజేశ్వరరావు తదితరులు రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే రాజేశం కు నివాళు లు అర్పించిన వారిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల రాజన్న జిల్లా కలెక్టర్ సంజీవ్ కుమార్ ఝా, సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ భగవతి గీతే, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ కుమార్, లక్ష్మీ కిరణ్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తానాజీ, నగర ఏసీపీ వెంకట రమణ, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, హుస్నాబాద్ ఏసిపి సదానందం, సిద్దిపేట రూరల్ ఏసిపి రవీందర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మెన్నేని రోహిత్ రావు, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,స్టేట్





హౌసింగ్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా మాజీ చైర్మన్ జీవీ రామకృష్ణా రావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతి ఊట్కూరి నరేందర్ రెడ్డి, ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకుడు అంబటి జోజిరెడ్డి, టీడీపీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, నందగిరి రవీంద్ర చారి,గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు పులికృష్ణ, మరి ఓదెల యాదవ్, చైతన్య మహేందర్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ లు కోరం రాజిరెడ్డి, జిల్లా ప్రభాకర్ రెడ్డి, అనంతగిరి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఎస్ కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్, తమ్మనవేని రమేష్ యాదవ్, బండి మల్లేశం, ఊట్కూరి వెంకటరమణ రెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్, రెడ్డి, డాక్టర్ పి.రాజశేఖర్ రెడ్డి, ధ్యావ శ్రీనివాసరెడ్డి, తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, వాల అంజుత్ రావు, కోంద్ర సురేష్ తదితరులు ఉన్నారు.

# ఇలా జరిగితే 9వసారి ఆసియా కప్ విజేతగా భారత్ అడ్డుకోవడం ఎవరి తరం కాదంతే

ఆసియా కప్ 2025 టోర్నమెంట్ సెప్టెంబర్ 9న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌గడ్డపై ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 10 నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జరిగే మ్యాచ్‌తో భారత జట్టు ఆసియా కప్ 2025లో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. సెప్టెంబర్ 14న దుబాయ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. సెప్టెంబర్ 19న ఒమన్‌తో భారత్ తన మూడవ గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత సూపర్ ఫోర్ దశ ప్రారంభమవు తుంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం లోని 15 మంది సభ్యుల భారత జట్టు ఆసియా కప్ 2025 టోర్నమెంట్ కోసం సెప్టెంబర్ 4న దుబాయ్‌లో సమావేశమవుతుంది. ఈసారి భారత జట్టు ఆటగాళ్ళు ముంబై నుంచి కాకుండా.. వారి వారి ప్రదేశాల నుంచి నేరుగా దుబాయ్ చేరుకుంటారు.భారత్ 9వ సారి ఆసియా కప్ గెలుచుకునే ఛాన్స్.2026 టీ20 ప్రపంచ కప్ వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరుగుతుంది. అందుకే, 2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టోర్నమెంట్ కూడా టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. 2025 ఆసియా కప్ ట్రోఫీని గెలుచుకోవడానికి భారత్ బలమైన పోటీదారుగా మారాలని చూస్తోంది. భారత్ 8 సార్లు ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పుడు 9వ సారి ఛాంపియన్‌గా నిలిచేందుకు ప్రయత్నిస్తోంది. 2025 ఆసియా కప్‌లో భారత క్రికెట్ జట్టు 3 పనులు చేస్తే, ట్రోఫీని గెలవకుండా ఎవరూ ఆపలేరు. అవేంటో ఓసారి చూద్దాం..ఆల్ రౌండర్ గా హార్దిక్ పాండ్యా 2025 ఆసియా కప్‌లో భారత జట్టు తరపున కీలక పాత్ర పోషిస్తాడు. 2025 ఆసియా కప్ సమయంలో, ప్రతి మ్యాచ్‌లో



ఫాస్ట్ బౌలర్ అర్ష్ దీప్ సింగ్‌తో పాటు హార్దిక్ పాండ్యాకు కొత్త బంతిని అందించడం ద్వారా బౌలింగ్ దాడిలో అతనిని ఉంచడం గొప్ప నిర్ణయం కావొచ్చు. హార్దిక్ పాండ్యా బ్యాట్‌తోనూ అద్భుతంగా రాణిస్తున్నాడు. బౌలర్లకు వ్యతిరేకంగా మైదానం ప్రతి మూలలో పరుగులు సాధించగల సామర్థ్యం అతనికి ఉంది. ప్రతి క్లిష్ట పరిస్థితిలోనూ భారతదేశం తరపున వికెట్లు తీయడంలో హార్దిక్ పాండ్యా కూడా నిష్ణాతుడు. హార్దిక్ పాండ్యా ఇప్పటివరకు భారతదేశం తరపున 114 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 27.88 సగటుతో 1812 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇది కాకుండా, హార్దిక్ పాండ్యా బంతితో అద్భుతాలు చేసి 94 వికెట్లు పడగొట్టాడు. టీ20 అంతర్జాతీయ క్రికెట్ లో 'ప్రత్యేకమైన సెంచరీ' వికెట్లు సాధించడానికి హార్దిక్ పాండ్యా కేవలం 6 వికెట్ల దూరంలో ఉన్నాడు.ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన టీ20 బ్యాట్స్‌మెన్‌లలో సూర్యకుమార్ యాదవ్ ఒకరు. 2025 ఆసియా కప్‌ను భారత్ గెలవాలంటే, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నమెంట్‌లో నంబర్-3 స్థానంలో బ్యాటింగ్ చేయాల్సి ఉంటుంది. సూర్యకుమార్ యాదవ్ అనేక కీలక సందర్భాలలో నంబర్-3 స్థానంలో బ్యాటింగ్ చేయడం ద్వారా టీ20ఐ మ్యాచ్‌లలో భారత్‌కు దగ్గరి విజయాలు అందించాడు. టీ20ఐలో నంబర్-3 స్థానంలో బ్యాటింగ్ చేయడం సూర్యకుమార్ యాదవ్‌కు ఇష్టం. సూర్యకుమార్ యాదవ్ 200 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసే తుఫాన్ బ్యాట్స్‌మన్. టీం ఇండియా తరపున సూర్యకుమార్ యాదవ్ 83 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 2598 పరుగులు చేశాడు. ఇందులో 237 ఫోర్లు, 146 సిక్సులు ఉన్నాయి. టీ20 ఇంటర్నేషనల్‌లో సూర్యకుమార్ యాదవ్ 4 , 21 హాఫ్ సెంచరీలు సాధించాడు.

# క్వార్టర్స్‌కు సింధు ధృవ్, తనీశ్ ద్వయం సంచలన విజయం

పారిస్ : బీడబ్ల్యూఎఫ్ బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మాజీ చాంపియన్ పీవీ సింధు క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. గురువారం ఇక్కడ జరిగిన ప్రిక్వార్టర్స్‌లో 15వ ర్యాంకు సింధు.. 21-19, 21-15తో ప్రపంచ రెండో ర్యాంకర్ వాంగ్ ఝీ ఈ (చైనా)ను ఓడించి క్వార్టర్స్ చేరింది. 2019లో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన తెలుగమ్మాయి.. 48 నిమిషాల్లోనే వరుస గేమ్స్‌ను గెలుచుకుని వాంగ్‌కు షాకిచ్చింది. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఐదుసార్లు పతకాలు గెలిచిన సింధు. .ప్రిక్వార్టర్స్ గేమ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడి 11-6తో ఆధిక్యంలో నిలిచింది. పదునైన స్మాష్‌లు, నెట్ విన్నర్స్‌తో ఆధిపత్యం ప్రదర్శించింది. అయితే వాంగ్ కూడా పుంజుకోవడంతో 19-19తో ఇరువురి పాయింట్లు సమమైనా ఆ గేమ్‌ను సింధు గెలుచుకుంది. రెండో గేమ్‌లో ప్రత్యర్థి నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాకుండానే సింధు ఆటను విజయంతో ముగించింది.ధృవ్, తనీషా సంచలనం మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత ద్వయం ధృవ్ కపిల-తనీషా క్రాస్టో 19-21, 21-12, 21-15తో ప్రపంచ ఐదో ర్యాంక్ జంట టాంగ్ చౌన్ మన్సె యింగ్ సువెట్ (హాంకాంగ్)ను ఓడించింది.



# ఆసియా కప్‌లో టీమిండియా ఓటమికి విలన్ ఇతడే

భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025 ఆసియా కప్ కోసం భారత జట్టు జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 19న బీసీసీఐ ముంబై ప్రధాన కార్యాలయంలో ఒక సమావేశాన్ని నిర్వహించి, 2025 ఆసియా కప్‌లో టీమిండియాకు ప్రాతినిధ్యం వహించే 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. కానీ, ఈ ఆటగాళ్ళలో ఒకరు ఆసియా కప్‌లో భారత జట్టు ఓటమికి విలన్‌గా మారవచ్చు. అలాగే, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ఆటగాడిని అమెరికాకు తీసుకెళ్లడం ద్వారా తనను తాను ఓటమికి చేరువ చేసుకుంటున్నాడు. కోచ్ గంభీర్ ఈ ఆటగాడికి జట్టు నుంచి ప్లేయింగ్ ఎలెవెన్‌లో అవకాశం ఇస్తే, భారత జట్టు ఓటమి దాదాపు ఖాయమని భావిస్తున్నారు. గంభీర్ తన ఫేవరేట్ ప్లేయర్‌కు ప్లేస్.2025 ఆసియా కప్ కోసం జట్టును చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రకటించినప్పుడు, బీసీసీఐలోని రెండు షాకింగ్ నిర్ణయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. మొదటి నిర్ణయం శ్రేయాస్ అయ్యర్‌ను మినహాయించడం, రెండవ నిర్ణయం హర్షిత్ రాణాను 15 మంది సభ్యుల జట్టుతో తీసుకెళ్లడం. హర్షిత్‌కు భారత జట్టు తరపున ఒకే ఒక్క టీ20 మ్యాచ్ ఆడిన అనుభవం ఉంది. అయినప్పటికీ కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్య అతనిపై నమ్మకం ఉంచి 2025 ఆసియా కప్ కోసం జట్టులో చేర్చుకున్నారు.అతను విడతలవారీగా వికెట్లు కూడా తీసుకుంటున్నాడు. దీని కారణంగా ఒక



సమయంలో అతన్ని ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించాల్సి వచ్చింది. కానీ, మరోవైపు, బోర్డు అదే హర్షిత్ రాణాను ఆసియా కప్ 2025 కోసం జట్టుతో పంపుతోంది.దాదాపు 10 ఎకానమీ రేటుతో పరుగులు..2025లో హర్షిత్ రాణా ప్రదర్శన చాలా నిరాశపరిచింది. ఈ కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున మొత్తం 13 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 29.86 సగటుతో 15 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ఈ సమయంలో అతను 10.18 ఎకానమీతో పరుగులు ఇచ్చాడు. అదే సమయంలో, హర్షిత్ టీ20 కెరీర్‌ను పరిశీలిస్తే, అది కూడా ప్రత్యేకంగా ఏమీ లేదు.ఈ 23 ఏళ్ల యువ ఫాస్ట్ బౌలర్ 39 టీ20 మ్యాచ్‌ల్లో 37 ఇన్నింగ్స్‌లలో 46 వికెట్లు పడగొట్టాడు. కానీ, ఈ సమయంలో అతని ఎకానమీ రేటు 9.36గా ఉంది.ఇది టీం ఇండియా సమస్యలను పెంచుతుంది.2025 ఆసియా కప్‌లో బలమైన పోటీదారులుఆసియా కప్ 2025 జట్టులో ప్రసిద్ధ్ కృష్ణకు యూఏఈ టికెట్ లభిస్తుందని భావిస్తున్నప్పటికీ, సెలెక్టర్లు హర్షిత్ రాణాపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించిన ప్రసిద్ 15 మ్యాచ్‌ల్లో అత్యధికంగా 25 వికెట్లు పడగొట్టాడని, ఈ సమయంలో అతని ఎకానమీ రేటు కూడా 8.27గా ఉంది.కానీ, దీని తర్వాత కూడా, ప్రసిద్ధ్ స్టాండ్‌బై ఆటగాళ్ల జాబితాలో మాత్రమే చేర్చారు.

# జూరిచ్ డైమండ్ లీగ్ ఫైనల్లో నీరజ్ చోప్రాకు రెండో స్థానం

జూరిచ్: ప్రపంచ చాంపియన్, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. జూరిచ్‌లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్లో రెండో స్థానంలో నిలిచాడు. 85.01 మీటర్లు జావెలిన్‌ను విసిరాడు. అయితే జర్మనీ త్రోయర్ జులియన్ వెబర్ ఆ టోర్నీలో టాప్ ప్లేస్ కొట్టేశాడు. అతను తన జావెలిన్‌ను 91.51 మీటర్ల దూరం విసిరాడు. రెండో ప్రయత్నంలోనే అతను ఆ మార్క్ దాటేశాడు. తొలి రెండు ప్రయత్నాల్లోనూ వెబర్ 91 ప్లస్ మీటర్ల దూరానికి జావెలిన్‌ను విసిరాడు.జూరిచ్‌లో నీరజ్ పర్ఫార్మెన్స్ సరిగా సాగలేదు. ఆరంభంలో రెండు సార్లు 80 మీటర్ల దూరం వరకే తన త్రో వేశాడు. ఆ తర్వాత మూడు సార్లు ఫౌల్స్ తో నిరాశకు గురిచేశాడు. అయితే చివరి ప్రయత్నంలో అతను 85 మీటర్ల దూరం విసిరి ఊపిరి పీల్చుకున్నాడు. వరుసగా 26 టోర్నీల్లో నీరజ్ చోప్రా తొలి రెండు స్థానాల్లో నిలవడం గమనార్హం.2012 లండన్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం సాధించిన ట్రినిడాడ్ టొబాగో త్రోయర్ కేషార్న్ వాల్కాట్ 84.95 మీటర్లు విసిరి మూడవ స్థానంలో నిలిచాడు.



# ఎగుమతిదారులకు అండగా ప్రభుత్వం

**రూ.25,000 కోట్లతో ప్రత్యేక ప్యాకేజీ హామీ ఇచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రి**



**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పోటుతో దెబ్బతిన్న ఎగుమతి కంపెనీలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. గురువారం తనను కలిసిన భారత ఎగుమతిదారుల సమాఖ్య (ఫియో) జాతీయ అధ్యక్షుడు ఎస్‌సీ రల్హాన్ నాయకత్వంలోని ఎగుమతిదారుల బృందానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ కష్ట సమయంలో మీకు అండగా నిలబడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్టు సీతారామన్ చెప్పినట్టు ఫియో ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకోసం ఆరేళ్ల పాటు అమల్లో ఉండేలా రూ.25,000 కోట్ల నిధితో ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం) పేరుతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు అధికార వర్గాలు చెప్పాయి.సాయం ఇలా!ఎగుమతుల కోసం ఈ కంపెనీలు తీసుకున్న రుణ వసూళ్లపై విరామం (మారటోరియం) ప్రకటించే విషయాన్నీ ప్రభుత్వం పరిశీలిస్తోంది. వీటికి తోడు అమెరికా సుంకాల పోటును దృష్టిలో ఉంచుకుని ఇతర దేశాల మార్కెట్లపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. భారత్-బ్రిటన్ ఎఫ్‌టీఏ తరహాలో ఈయూ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్‌లతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలను త్వరితం చేస్తున్నట్టు అధికార వర్గాలు చెప్పాయి. మరోవైపు జీఎస్‌టీ సంస్కరణల ద్వారా దేశీయ వినియోగాన్ని పెంచి ఈ కంపెనీలకు అండగా నిలవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎంఎసఎంఈల కోసం..అమెరికా సుంకాల పోటుతో ఎగుమతుల రంగంలో ఉన్న ఎంఎసఎంఈ కంపెనీలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. దీంతో ఈ కంపెనీలను ఆదుకునేందుకు అవి తీసుకునే రుణ చెల్లింపుల కోసం అత్యవసరంగా ప్రత్యేక రుణ చెల్లింపుల హామీ పథకం తీసుకువచ్చేందుకూ కసరత్తు చేస్తున్నట్టు అధికార వర్గాలు చెప్పాయి. అమెరికా ఆంక్షల ప్రభావం పెద్ద పెద్ద కంపెనీలపై కంటే అన్‌లిస్టెడ్ కంపెనీలు, ఎంఎసఎంఈలపైనే ఎక్కువగా ఉంటుందని పరిశ్రమ వర్గాల అంచనా. దీనికి తోడు ఈ కంపెనీల్లోనే ఎక్కువ మంది పని చేస్తున్నారు. దీంతో కొవిడ్ సమయంలోలా ఈ కంపెనీలకు ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నట్టు వర్గాలు చెప్పాయి.

# సుంకాల సంకటం

ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు స్టాక్ మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి. భారత ఎగుమతులపై ట్రంప్ అదనంగా 25 శాతం జోడించి 50 శాతానికి పెంచిన సుంకాలు బుధవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈక్విటీ మదుపరులు ఎగుమతి ప్రభావిత కంపెనీల షేర్లలో పెద్దఎత్తున అమ్మకాలకు పాల్పడటంతో ప్రామాణిక ఈక్విటీ సూచీలు భారీగా నష్టపోయాయి. 2 రోజుల్లో సెన్సెక్స్ 1,555 పాయింట్లు పతనంరూ..69 లక్షల కోట్ల మార్కెట్ సంపద ఆవిరిటెక్స్‌టైల్స్, రొయ్యలు, తోలు, జెమ్స్ అండ్ జువెలరీ షేర్లలో భారీగా అమ్మకాలకు పాల్పడిన మదుపరులు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ‌ఐఐ) కూడా పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం మార్కెట్‌పై ఒత్తిడిని మరింత పెంచింది. దాంతో బీఎసఈ సెన్సెక్స్ గురువారం మరో 705.97 పాయింట్లు పతనమై 80,080.57 వద్దకు జారుకుంది. నిఫ్టీ 211.15 పాయిం ట్లు కోల్పోయి 24,500.90 స్థాయికి పడిపోయింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి. సందర్భంగా స్టాక్ ఎక్స్ఛేంజీలు బుధవారం సెలవు పాటించాయి. సుంకాల పోటుతో గడిచిన రెండు ట్రేడింగ్ సెషన్లలో , గురువారం) సెన్సెక్స్ 1,555.34 పాయింట్లు, నిఫ్టీ 466.85 పాయి ంట్లు క్షీణించాయి. రెండు రోజుల్లో ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.69 లక్షల కోట్లు తగ్గి రూ.445.17 లక్షల కోట్లకు (5.08 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.



# జీఎస్టీలో కీలక మార్పులు రాష్ట్రాల ఆదాయం తగ్గుతుందా

అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సెప్టెంబర్ 3, 4 తేదీల్లో జరగనుంది. ఈ సమావేశంపైనే అందరి కళ్లు ఉండడానికి స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ చేసిన ప్రకటనే కారణం. జీఎస్టీలో కీలక సంస్కరణలు తీసుకొస్తామని.. కొన్ని వస్తువుల రేట్లు తగ్గుతాయని మోదీ అన్నారు. ఈ సారి ప్రజలు డబుల్ దీపావళి చేసుకుంటారని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను రేట్లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.ప్రస్తుతం ఉన్న జీఎస్టీ రేట్లకు బదులుగా.. రెండు-రేట్ల పన్ను విధానాన్ని తీసుకురావాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తోంది. అంటే కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఉండనున్నాయి. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రతిపాదనను కౌన్సిల్‌కు పంపినట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానం వల్ల రాష్ట్రాలకు ఆదాయం తగ్గుతుందేమోనని కొన్ని రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒకవేళ ఆదాయం తగ్గితే, దాన్ని భర్తీ చేయడానికి ఒక మార్గం ఉండాలని రాష్ట్రాలు కోరుతున్నాయని కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్. బాలగోపాల్ చెప్పారు. 8నెలల తర్వాత సమావేశాలునిబంధనల ప్రకారం.. జీఎస్టీ కౌన్సిల్ కనీసం మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలి. కానీ డిసెంబర్ 2024లో జరిగిన చివరి సమావేశం తర్వాత, ఇప్పుడు సుమారు ఎనిమిది నెలల తర్వాత ఈ కొత్త సమావేశం జరుగుతోంది.ఈ రేట్లు తగ్గే ఛాన్స్.సిమెంట్‌పై ప్రస్తుతం ఉన్న 28శాతం జీఎస్టీ రేటును 18శాతానికి తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ తగ్గింపు నిర్మాణ రంగానికి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఊతమిస్తుంది. వ్యక్తులు కొనుగోలు చేసే టర్మ్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని సున్నాకి తగ్గించే ప్రతిపాదన కూడా కౌన్సిల్ ముందుకు రానుంది. సెలూన్‌లపై విధించే 18శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఆహార, వస్త్ర వస్తువులన్నింటినీ 5శాం పన్ను శ్లాబ్‌లోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ఇది ఆహార, వస్త్ర పరిశ్రమలలో వర్గీకరణ సమస్యలను తొలగించి, విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది.




# ఫోన్ పే, గూగుల్ పేకి బ్యాడ్ న్యూస్ కొత్త యాప్‌తో రంగంలోకి బీఎస్ఎన్ఎల్.

ప్రస్తుతం దేశంలో ఎక్కడ చూసిన డిజిటల్ చెల్లింపులే. చాయ్ నుంచి షాపింగ్‌ల వరకు మొత్తం ఆన్‌లైనే. జనాలు క్యాష్ పెట్టుకోవడమే మానేశారు. యూపీఐ చెల్లింపుల్లో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో డిజిటల్ చెల్లింపుల మార్కెట్‌లో విప్లవం సృష్టించేందుకు ప్రభుత్వ రంగ టెలికాం బీఎస్ఎన్ఎల్ సిద్ధమైంది. త్వరలో పేరుతో తమ సొంత యూపీఐ సేవను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త సేవ ఇప్పటికే మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి సంస్థలకు గట్టి పోటీని ఇవ్వనుందని నిపుణులు భావిస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ పే.. యాప్ ద్వారా శక్తివంతంగా మారనుంది. దీనివల్ల వినియోగదారులు సులభంగా ఆన్‌లైన్ చెల్లింపులు చేయవచ్చు. వినియోగదారులకు మరింత సౌకర్యాన్ని అందించేందుకు.. బీఎస్ఎన్ఎల్ ఒక ప్రత్యేకమైన బీఎస్ఎన్ఎల్ యాప్‌ను కాకుండా.. ఇప్పటికే ఉన్న బీఎస్ఎన్ఎల్ సెల్ఫ్ కేర్ యాంలోనే ఈ చెల్లింపు సేవను అనుసంధానించనుంది. దీనివల్ల వినియోగదారులు వేరే యాప్‌ను డౌన్‌లోడ్ చేయకుండానే అన్ని రకాల ఆన్‌లైన్ లావాదేవీలను నిర్వహించకోవచ్చు.



శనివారం, ఆగస్టు 30, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఓజీ ప్రమోషన్స్‌కి పవన్ కళ్యాణ్ సమయం కేటాయించనున్నాడా



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. సెప్టెంబర్ 25న విడుదల కానున్న ఈ సినిమా మాస్, యాక్షన్ జానర్‌లో ఒక గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతోంది. పవన్ కళ్యాణ్ ఫాలోయింగ్ వల్ల సినిమాకు అంతులేని క్రేజ్ ఉంది. ఈ హైప్‌ను బేస్ చేసుకుని ప్రీ-రిలీజ్ బిజినెస్ సుమారుగా ?200 కోట్లు దాటినట్లు ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. అభిమానులు ఎక్కడైనా చేసిన పవన్, కోసం అంతగా యాక్టివ్‌గా " అంటూ చప్పట్లు కొడుతున్నారు. ఇదే మాట పవన్ కనిపించే ప్రతిసారీ రెపీట్ అవుతోంది.'హరిహర వీరమల్లు' సినిమా కోసం తన కెరీర్‌లో తొలిసారి భారీ స్థాయిలో ప్రమోషన్స్ చేసిన పవన్, కోసం అంతగా యాక్టివ్‌గా ఉండరని భావించారు అభిమానులు. అయితే తాజా సమాచారం ప్రకారం, ప్రమోషన్స్ కోసం పవన్ కళ్యాణ్ రెండు రోజుల డేట్స్ కేటాయించారని తెలుస్తోంది.సెప్టెంబర్ 18 తర్వాత ఈ ప్రమోషన్లు ప్రారంభమయ్యే అవకాశముంది.ఒక రోజు హైదరాబాద్‌లో మీడియా ఇంటర్వ్యూలు, ప్రెస్ మీట్‌లు ఉంటాయి.మరో రోజు ఆంధ్రప్రదేశ్‌లో భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారని సమాచారం.ఇప్పటికే రెండు పాటలు విడుదలైన కి పవన్ బర్త్‌డే సందర్భంగా ట్రైలర్ విడుదల చేసే అవకాశం ఉందని సినీ వర్గాల్లో టాక్.ఈ అప్‌డేట్‌తో పవన్ అభిమానుల్లో ఆనందం నెలకొంది. ఇప్పటికే హైప్ ఉన్న కి పవన్ ప్రమోషనల్ యాక్టివిటీస్ జతకలిస్తే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం ఖాయం అని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఇక ఓజీ తర్వాత పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంతో పలకరించనున్నాడు. ఈ సినిమాపై కూడా అంచనాలు భారీగానే ఉన్నాయి.

# 'జటాధర' నుంచి శిల్పా శిరోద్కర్ ఫస్ట్ లుక్ రిలీజ్




యువ కథానాయకుడు సుధీర్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర' ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్ అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. వెంకట్ కళ్యాణ్ కథనందిస్తున్నాడు. తెలుగు, హిందీ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాతో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ఇటీవల టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మరో పాత్రను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాలో బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ శోభ అనే కీలక పాత్రలో నటించబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా శోభ ఫస్ట్‌లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. శిల్పా చాలా రోజుల తర్వాత శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.

# బిగ్ బాస్ అభిమానులకి గుడ్ న్యూస్ అఫీషియల్‌గా ప్రకటించిన లాంచింగ్ డేట్




తెలుగు టెలివిజన్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే రియాలిటీ షో బిగ్ బాస్ మరోసారి సందడి చేయడానికి సిద్ధమైంది. ఇప్పటికే ఎనిమిది సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ హైపర్ ఎంటర్‌టైన్‌మెంట్ షో, ఇప్పుడు సీజన్ 9 రూపంలో ప్రేక్షకులను పలకరించేందుకు రంగంలోకి దిగుతోంది. ఈ మేరకు మేకర్స్ తాజాగా అధికారిక ప్రకటన విడుదల చేశారు. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 సెప్టెంబర్ 7 నుండి ప్రారంభం కానుందని మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రోమో వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రోమోలో నాగార్జున "డబుల్ హౌస్ డబుల్ డోస్" అంటూ చెబుతుండటంతో, ఈ సీజన్ ఫార్మాట్ పై ప్రేక్షకుల్లో కుతూహలం మరింత పెరిగింది.ఈసారి బిగ్ బాస్ హౌస్ ఒకటి కాదు.. రెండు. ఒకవైపు సెలెబ్రిటీలు ఉంటే, మరోవైపు కామనర్స్ కనిపించనున్నారు. ఈ సీజన్ థీమ్ " అన్నమాట. ఈ కాన్సెప్ట్ బిగ్ బాస్ ఫాన్స్‌కి కొత్త అనుభూతినివ్వనుంది. షో ప్రారంభం నుండే ఆసక్తికర మలుపులు కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయి. కామనర్స్ ఎంపిక కోసం మేకర్స్ ప్రత్యేకంగా 'అగ్ని పరీక్ష' పేరుతో ఓ ప్రీ-షోను నిర్వహించారు. వేలాది మంది అప్లికేషన్ల నుంచి 40 మందిని సెలెక్ట్ చేసి, వారిని కఠినమైన టాస్క్‌లకు లోనుచేశారు. ఈ పరీక్షల్లో విజేతలైన టాప్ 3 కామనర్స్‌కి బిగ్ బాస్ హౌస్‌లోకి ఎంట్రీ దక్కనుంది. ఈ ప్రీ-షోకి అభిజిత్, బిందు మాధవి, నవదీప్ జడ్జిలుగా వ్యవహరిస్తున్నారు.సీజన్ 9కి కూడా అక్కినేని నాగార్జున హోస్ట్‌గా కొనసాగనున్నారు. ఆయన ఎనర్జీ, హ్యూమర్, చక్కటి హ్యాండ్లింగ్ గత సీజన్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రోమోలో ఆయన వాయిస్ ఓవర్లు, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి హైప్‌ను పెంచాయి.ఇప్పటివరకు కంటెస్టెంట్స్ జాబితా అధికారికంగా ప్రకటించలేకపోయినా, సోషల్ మీడియాలో ఇప్పటికే పలు పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. అందులో సాయి కిరణ్, ఛత్రపతి శేఖర్, ఇమ్మాన్యుయెల్, సుమంత్ అశ్విన్, ముఖేష్ గౌడ్, శివ కుమార్, రీతూ చౌదరి, దీపికా, కావ్య శ్రీ, తేజస్విని, దేబ్జానీ, అలేఖ్య చిట్టి పికిల్స్, నవ్యసామి, మై విలేజ్ షో అనిల్ లాంటి వినిపిస్తున్నాయి. ఈసారి బిగ్ బాస్ సీజన్ 9 మరింత గ్లామర్, డ్రామా, కాంట్రవర్సీ, ఎమోషన్‌తో మేళవించి భారీ ప్రేక్షకుల ముందుకు రానుంది. సెప్టెంబర్ 7 నుంచి బిగ్ బాస్ హౌస్‌లో ఏమి జరుగుతుందో చూడాల్సిందే!

# ఎల్లమ్మ నుంచి నితిన్ కూడా అవుట్




జబర్దస్త్ ద్వారా మంచి క్రేజ్ తెచ్చుకున్న కమెడియన్ వేణు. పలు సినిమాల్లోనూ వేణు నటించి మెప్పించాడు, ముఖ్యంగా మున్నా సినిమాలో టిల్లు పాత్రలో నవ్వులు పూయించాడు. వేణు దర్శకుడిగా మారి తెరకెక్కించిన చిత్రం 'బలగం'. ఈ సినిమా ఎంతటి విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చిన్న సినిమాగా వచ్చిన ఈ మూవీ అనూహ్య విజయాన్ని నమోదు చేసుకుంది. తెలంగాణ పల్లెల్లోని కుటుంబాల మధ్య జరిగే గొడవలను ఒక చావు చుట్టూ అల్లిన విధానం ప్రేక్షకులను ఫిదా చేసింది. కలెక్షన్లతో పాటు ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులను సైతం ఈ సినిమా సొంతం చేసుకుంది. ప్రియదర్శి, కావ్య జంటగా తెరకెక్కిన ఈ సినిమా సరికొత్త ఒరవడిని సృష్టించిందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. దీంతో ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి దర్శకుడు వేణుపై పడింది.పెట్టింది రూ. 5కోట్లు.. వచ్చింది రూ.60 కోట్లు.. ఇప్పటికీ ఓటీటీలో దుమ్మురేపుతున్న చిన్న సినిమావేణు నుంచి వచ్చే రెండో సినిమాపై భారీగా అంచనాలు పెరిగిపోయాయి. బలగం లాంటి మూవీ తర్వాత వేణు ఎలాంటి మూవీలో నటించనున్నాడని అందరి దృష్టి పడింది. అయితే వేణు తర్వాతి చిత్రాన్ని ఎల్లమ్మ అనే టైటిల్ ను ఖరారు చేశాడు. ఈ సినిమా కోసం చాలా కాలంగా పని చేస్తున్న వేణు. ముందుగా ఈ సినిమాను నేచురల్ స్టార్ నానితో చేయాలని అనుకున్నారు. కానీ ఎందుకో అది కుదరలేదు. దాంతో మరో యంగ్ హీరో నితిన్ చేతికి ఈ సినిమా వెళ్ళింది. రీసెంట్ డేస్ లో నితిన్ నటించిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరిచాయి.ఇదెక్కడి ట్విస్ట్ రా మావ..! ఈ సీనియర్ హీరోయిన్ భర్త టాలీవుడ్ హీరోనా..!! ఏ ఏ సినిమాలు చేశాడంటే చివరిగా వచ్చిన తమ్ముడు అనే సినిమా కూడా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. అయితే ఎల్లమ్మ సినిమాతో నితిన్ పక్కా హిట్ కొడతాడని అతని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కానీ ఇపుడు ఆ ఆశల మీద నీళ్లు చల్లినట్టు అయ్యింది. ఎల్లమ్మ సినిమా నుంచి నితిన్ తప్పుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నితిన్ ప్లేస్ లోకి యంగ్ హీరో శర్వానంద్ రానున్నట్టు టాక్. ఇప్పటికే శర్వానంద్ లో సంప్రదింపులు జరిగినట్టు తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

# క్షణ క్షణం భయం భయం జాన్వీ కపూర్ ఏమైంది



టెన్షన్‌తో నిద్ర పట్టకపోవడం.. బీపీలు పెరిగిపోవడం.. క్షణక్షణం ఏం జరుగుతుందో అనే టెన్షన్.. ఇవన్నీ ఇప్పుడు జాన్వీ కపూర్‌లో కనిపిస్తున్నాయి. అంత పెద్ద కష్టం ఏమొచ్చిందబ్బా అనుకుంటున్నారు కదా..? ఉంది మీరు ఊహించిన దానికంటే ఎక్కువ కష్టాల్లోనే ఉంది అతిలోకసుందరి కూతురు. ఇంతకీ జాన్వీని కంగారు పెడుతున్న ఆ విషయమేంటితెలుగులో చేసిందే ఒక్క సినిమా.. కానీ కావాల్సినంత గుర్తింపు తెచ్చుకున్నారు జాన్వీ కపూర్. దేవర సినిమాలో తంగం పాత్రతో బాగానే చేరువయ్యారు ఈ బ్యూటీ. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది సినిమాలో నటిస్తున్నారు.బాలీవుడ్ కంటే తెలుగులోనే ఈ భామకు మంచి ఆఫర్స్ వస్తున్నాయి. పెద్దితో టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో చేరిపోవాలని చూస్తున్నారు జాన్వీ. తెలుగులో ఎలా ఉన్నా.. హిందీలో మాత్రం ఇప్పటికీ స్ట్రగ్లింగ్ స్టేజ్‌లోనే ఉన్నారు జాన్వీఅక్కడ ఎంట్రీ ఇచ్చి ఏడేళ్లు దాటినా.. ఇప్పటికీ ఒక్క హిట్ అంటూ వేచి చూస్తూనే ఉన్నారు జాన్వీ. గుంజన్ సక్సేనా, రూహీ లాంటి ఒకటి రెండు సినిమాలు పేరు తెచ్చాయి కానీ స్టార్ హీరోయిన్ హోదా మాత్రం తీసుకురాలేదు.ప్రస్తుతం ఈ భామ ఆశలన్నీ పరమ్ సుందరిపైనే ఉన్నాయి. ఆగస్ట్ 29న పరమ్ సుందరి విడుదల కానుంది. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటించిన ఈ చిత్రంలో మలయాళీ అమ్మాయిగా నటించారు జాన్వీ. బాలీవుడ్‌లో ఈమె కెరీర్‌కు అత్యంత కీలకంగా మారింది పరమ్ సుందరి. అందుకే తన కెరీర్ లో మోస్ట్ ఇంపార్టెంట్ వీకెండ్ ఇదే అంటున్నారు జాన్వీ. మరి ఆగస్ట్ 29న పరమ్ సుందరితోఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

# రామ్ చరణ్ 'పెద్ది' సాంగ్ షూట్‌కి జానీ మాస్టర్




అగ్ర కథానాయకుడు రామ్ చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సాన కాంబినేషన్‌లో 'పెద్ది' అనే సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. జాన్వీ కపూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో మాస్ సాంగ్ షూటింగ్ ప్రస్తుతం మైసూరులో జరుగుతోంది. ఈ పాటకు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కొరియోగ్రాఫీ అందిస్తున్నాడు. అయితే ఈ పాటకు జానీ మాస్టర్‌ను ఎంచుకోవడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో జానీ మాస్టర్‌పై లైంగిక ఆరోపణలు వచ్చి జైలుకి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. అయితే లైంగిక ఆరోపణలు వచ్చిన వ్యక్తికి మళ్లీ సినిమా అవకాశం ఎలా ఇస్తారంటూ నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు.ఈ వివాదంపై నెటిజన్లు స్పందిస్తూ.. ఒక వ్యక్తిపై లైంగిక వేధింపుల ఆరోపణలు, ముఖ్యంగా మైనర్‌కు సంబంధించినవి ఉన్నప్పటికీ, సినిమా పరిశ్రమలో అగ్ర నటులు వారికి అవకాశాలు కల్పిస్తున్నారని పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సినిమాల్లో నీతి, నిజాయితీ గురించి ఉపదేశాలు చెప్పే స్టార్స్, ఇలాంటి వ్యక్తులను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం కళకు సంబంధించిన విషయం కాదని, సమాజంపై ప్రభావం చూపే అంశమని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి నిర్ణయాలు సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతాయని, కళాకారులకు నైతిక బాధ్యత ఉండాలని నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ వివాదం సోషల్ మీడియాలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# అనుమతి లేకుండా హీరోయిన్ నడుము తాకిన స్టార్ నటుడు.



భోజ్‌పురి స్టార్ నటుడు పవన్ సింగ్ ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో తన సహనటి అంజలి రాఘవ్‌తో వ్యవహరించిన తీరుపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పవన్ సింగ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అసలు ఏం జరిగిందంటే..ఒక ఈవెంట్‌లో భాగంగా.. పవన్ సింగ్, అంజలి రాఘవ్ కలిసి వేదికపై వచ్చారు. అనంతరం అంజలి ప్రేక్షకులతో మాట్లాడుతుండగా.. పవన్ సింగ్ అనుమతి లేకుండా ఆమె నడుముపై చేయి వేసి తడమాడు. అంతేగాకుండా తన నడుముపై ఏదో ఉందని పదే పదే అనడంతో అంజలి ఒక క్షణం అసౌకర్యానికి గురైంది. అయితే వెంటనే చిరునవ్వుతో అంజలి ఆ పరిస్థితిని కవర్ చేయడానికి ప్రయత్నించింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవ్వగా. దీనిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కొంతమం ది పవన్ సింగ్ చర్యను క్రీపీ (భయానకమైనది) అని అభివర్ణిస్తుం డగా. మరికొంత మంది స్పందిస్తూ పవన్ సింగ్ ప్రవర్తన చాలా అసభ్యకరంగా ఉంద ని, బహిరంగ ప్రదేశంలో ఒక మహిళను అనుమతి లేకుండా తాకి ఇలా ప్రవర్తించడం సరికాదని నెటిజన్లు మండిపడుతున్నారు. అయితే ఈ ఘటనపై పవన్ సింగ్ లేదా అంజలి రాఘవ్ ఇప్పటివరకు స్పందించలేదు. ఈ వివాదం ప్రస్తుతం భోజ్‌పురి పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది.

# కొత్త లోక' మూవీ విడుదలకు ఆలస్యం




మలయాళం నుంచి వచ్చిన మరో సూపర్ హీరో మూవీ 'కొత్త లోక' చాప్టర్ 1 చంద్ర. మలయాళ నటులు కల్యాణి ప్రియదర్శన్ నస్లేన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు డామినిక్ అరుణ్ దర్శకత్వం వహించగా.. వేఫరర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్ నిర్మించాడు. ఈ చిత్రం భారీ అంచనాల మధ్య ఆగష్టు 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి కేరళలో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమా తెలుగు హక్కులను దక్కించుకున్న సితార ఎంటర్‌టైనమెంట్స్ మూవీని నేడు విడుదల చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా తెలుగు వెర్షన్ విడుదలకు ఆలస్యం అవుతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.మలయాళంలో విజయం సాధించిన 'కొత్త లోక' సినిమా తెలుగు డబ్బింగ్ వెర్షన్ విడుదల పలు సాంకేతిక సమస్యల కారణంగా ఆలస్యమైంది. కంటెంట్ డెలివరీ సమస్యల వల్ల ఉదయం, మధ్యాహ్నం ఆటలను ప్రదర్శించలేకపోతున్నాం. ఆంధ్రా, తెలుగు షోలు ఈ రోజు సాయంత్రం నుంచి ప్రారంభమవుతాయి అంటూ సితార ఎంటర్‌టైనమెంట్స్ ప్రకటించింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com